Regd: No: H-634

4 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్రజనత

Andhra Janatha సంపాదకుడు కె. యస్. సుబ్రహ్మణ్యం Hyderabad.

సంపుటి 4 హైదరాబాద్, శుక్రవారం 25-7-1958 సంచిక 30

INFORMATION & PUBLIC RELATIONS, ANDHRA PRADESH, HYDERABAD. NEWS PAPER RECORDS FILE COPY

200826

మూడవ పంచవర్షప్రణాళికా కాలంలో అవసరం కాగల ఉపాధ్యాయులు

న్యూఢిల్లీ, జూలై 24

మూడవ పంచవర్షప్రణాళికా కాలంలోనూ, ఆ తరువాత తయారుచేయబడే ప్రణాళికల కాలంలోనూ దేశంలోని విద్యా సంస్థలకు ఎంతమంది ఉపాధ్యాయులు అవసరంకాగలరో కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి అధ్యక్షుడుగా ఏర్పడిన నిబ్బంది సంఘం అంచనా వేస్తుంది కళాశాల స్థాయికన్న తక్కువ విద్యా సంస్థలకు అవసరమైన ఉపాధ్యాయుల సంఖ్యకు సంబంధించిన అంచనాలను మాత్రమే ఈసంఘం తయారుచేస్తుంది.

ఆఫీస్ వరాండాలలో పొగ త్రాగటంపై నిషేధం

న్యూఢిల్లీ, జూలై 23

కార్యాలయాలలో చప్రాసీలు వరాండాలలో పొగ త్రాగటాన్ని భారత ప్రభుత్వం నిషేధించినది. దీనికి సంబంధించి ఇటీవల జారీ చేయబడిన ఒక ఉత్తర్వులో "అది చాలా అసభ్యకరమైన అలవాటు అనీ, ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ఆశించే ప్రవర్తనకు విరుద్ధమైన లక్షణం అనీ" భారతప్రభుత్వం పేర్కొనది. ఇతర ఉద్యోగులు కూడా ఆఫీసు వరాండాలలో పొగ త్రాగటం మానివేయాలని కోరబడినది.

"శిఖరాగ్ర" సమావేశంలో పాల్గొనటానికి ఫ్రాన్స్ నిరాకరణ

ఫలితం ఉంటుందనే నమ్మకం ఉంటే తప్ప సమావేశాలు జరపటం అనవసరమని ఫ్రెంచి ప్రధాని అభిప్రాయం

డిగాల్ నిర్ణయం అమెరికాకు తెలియజేయబడినదట

వాషింగ్‌టన్, జూలై 24

న్యూయార్కులో జరిగే ఐక్యరాజ్యసమితి శిఖరాగ్ర సమావేశంలో ఫ్రాన్స్ పాల్గొనదని ప్రధాని ఛార్లెస్ డిగాల్ ఈ రోజున అమెరికా విదేశాంగశాఖకు తెలియజేశారు

ఫ్రెంచి రాయబారి ఎం. హెన్రీ ఆల్పాండ్ విలేకరులతో ముచ్చటిస్తూ విదేశాంగశాఖలోజరిగిన ఒక సమావేశంలో విదేశాంగ కార్యదర్శికి ఈ విషయం తెలియజేసానని అన్నారు "శిఖరాగ్ర సమావేశంజరిగితే దాని వల్ల ఏదైనా ఫలితంఉండాలని మా కోరిక. భద్రతామండలి అందుకు తగిన స్థలం కాదని మాఅభిప్రాయం" అని ఆయనఅన్నారు.

మధ్య ప్రాచ్య పరిస్థితిపై హేతుబద్ధం గాను, ప్రశాంతంగాను ఉన్న వాతావరణంలో చర్చలు జరపగల్గటం సాధ్యమైతేనే శిఖరాగ్ర సమావేశం ఏర్పాటు చేయాలని డిగాల్ అభిప్రాయమని రాయబారి అన్నాడు

డిగాల్ ప్రకటించిన లేఖను కృశ్చేవ్ సరిగా అర్థం చేసుకోనట్టు తోస్తున్నదని ఆయన అన్నాడు.

డిగాల్ వైఖరిపై డల్లెస్ అభిప్రాయం వివిధంగా ఉన్నదని విలేఖరులు అడగగా విదేశాంగ శాఖ వారిని అడగండి అని ఆయన అన్నారు.

బొంబాయి, జూలై 24

పూనాతిల్లాలో వరదలవల్ల నష్టపడ్డ ప్రజలకు వ్యవసాయేతర పనులనిమిత్తం రుణాలు, గ్రాంటులు ఇవ్వడానికిగాను బొంబాయి ప్రభుత్వం 25,000 రూపాయలు కేటాయించినది.

తక్షణం సేనల ఉపసంహరణ

జరిగి తీరాలని పశ్చిమ రాజ్యాలకు సిలోన్ విజ్ఞప్తి

కొలంబో, జూలై 24

మధ్య ప్రాచ్యంలో శాంతికి భంగం కలగకుండా ఉండాలంటే, ఆ ప్రాంతం నుంచి అంగ్లో, అమెరికన్ దళాలు తక్షణం ఉపసంహరింప బడటం అత్యవసరమని తాను అభిప్రాయ పడుతున్నట్టు సిలోన్ ప్రభుత్వం పశ్చిమ రాజ్యాల రాయబారులకు స్పష్టంగా చెప్పినట్టు తెలుస్తున్నది.

మధ్య ప్రాచ్య పరిస్థితిని పరిశీలించటానికి ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాన్ని జరపడమే ఉత్తమ మార్గమని కూడా సిలోన్ ప్రభుత్వం భావిస్తున్నట్టు తోస్తున్నవి.

సింహళంలో అత్యవసర పరిస్థితి

మరొకనెల పొడిగింపు

కొలంబో, జూలై 24

జాతి కలహాలు చెలరేగినకారణంగా సింహళంలో రెండు నెలలక్రితం ప్రకటించబడిన అత్యవసర పరిస్థితి మరొక నెల పొడిగింప బడినట్టు నేడు ప్రభుత్వం ప్రకటించినది.

కృశ్చేవ్ వైఖరిపట్ల ఇండియా హర్షం

న్యూఢిల్లీ, జూలై 24

పశ్చిమాసియా సమస్యపై ఐక్యరాజ్యసమితి అధ్వర్యంలో శిఖరాగ్ర సమావేశం జరగాలని పశ్చిమరాజ్యాలు చేసిన ప్రతిపాదన ఫలిస్తే అలాటి సమావేశం ఆగస్టు రెండవ వారంలో జరగవచ్చునని ఇక్కడి రాజకీయ వర్గాల వారు అభిప్రాయ పడుతున్నారు.

ఈ సమావేశానికి సంబంధించి బ్రిటన్ చేసిన ప్రతిపాదనను అంగీకరించినట్టు తెల్పుతూ రష్యా ప్రధాని కృశ్చేవ్ ప్రధాని నెహ్రూకు ఒక లేఖ వ్రాశారు. ఆలేఖను ప్రధాని నెహ్రూ సమాధానంకూడా పంపారు.

ఈసమావేశంలో ప్రధాని నెహ్రూ తప్పక పాల్గొంటారని ఇక్కడ వార్తాలు వారు భావిస్తున్నారు అయనవెంట విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. ఆర్. పిళ్ళై, కొద్దిపాటి సిబ్బందివెళ్తారు. శ్రీ వి. కె. కృష్ణమేనన్ ఇప్పుడు ప్రధాని నెహ్రూవెంట వెడతారో లేక సెప్టెంబర్ లో జరిగే ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో పాల్గొనటానికి గాను న్యూయార్కు వెడతారో ఏదీ తెలియటంలేదు.

అయితే శిఖరాగ్ర సమావేశానికి, జనరల్ అసెంబ్లీ సమావేశానికి, మధ్య గడువు మరీ అంత ఎక్కువైతే ఒక నెల రోజులు ఉంటుందని తెలుపబడుతున్నది.

భారత పార్లమెంటు వర్షాకాల సమావేశం ఆగస్టు 11వ తేదీనాడు ప్రారంభమవుతున్న కారణం చేతను ప్రధాని నెహ్రూకు ఇతర కార్యక్రమాలుండటం చేతను ఆయన విదేశాలకు వెళ్ళిపోయితే వారం పదిరోజులకు మించి ఉండరని తెలుస్తున్నది.

శిఖరాగ్ర సమావేశం న్యూయార్కులో జరగటం ఇండియాకు సమ్మతమే అయినప్పటికీ, సమావేశం జెనీవాలోనో లేక యూరప్‌లోని మరే ఇతర రాజధానిలోనో జరిగితే బాగుండేదని అభిప్రాయం వెలిబుచ్చబడుతున్నది.

శిఖరాగ్ర సమావేశంలో భారత దేశం పాల్గొనితీరాలని కృశ్చేవ్ పట్టుపట్టడం ఇక్కడివర్గాలవారికి సంతృప్తి గ్రహించినది,

కృశ్చేవ్ లేఖనుబట్టి ఆయన బ్రిటన్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ చేసిన ప్రతిపాదనలతో పూర్తిగా ఏకీభవిస్తున్నట్టు స్పష్టమవుతున్నదని, అది గమనార్హమైన విషయమని వీరంటున్నారు. అమెరికావారు మాక్మిలన్ ప్రతిపాదను పూర్తిగా అంగీకరిస్తున్నట్టులేదు.

బ్రిటన్ ప్రతిపాదనకు రష్యా అంగీకారంపై అమెరికా అభిప్రాయం ఏమిటో తెలుసుకోవాలని వీరు ఎదురు చూస్తున్నారు.

శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేదేశాలు

ఇప్పుడే పేర్లు చెప్పలేమని మాక్మిలన్ ప్రకటన

లండన్, జూలై 24

పశ్చిమాసియా పరిస్థితిని పరిశీలించడానికి జరిగే శిఖరాగ్ర సమావేశంలో భద్రతామండలిలో ప్రస్తుతంసభ్యులుగా ఉన్నవారు కాక ఇంకా ఎవ్వరెవ్వరు పాల్గొంటున్నారన్న విషయంపైఇప్పుడే ఏమీ చెప్పడానికి వీలులేదని బ్రిటన్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ నేడు

(మిగతా 4వ పేజీలో)

ఆగస్టు 9వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశం

హైదరాబాద్, జూలై 24

ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఏడవ సమావేశం ఆగస్టు 9వ తేదీన ప్రారంభం కానున్నది.

ఈ సమావేశంలో భూసంస్కరణలకు సంబంధించిన ముఖ్య శాసనాలు కొన్ని చర్చకు రానున్నవి,

భూవసతికి గరిష్ఠ పరిమితిని నిర్ణయించటానికి, కమతాల విచ్ఛిత్తిని నిరోధించటానికి సంబంధించిన శాసనాలతో పాటు, భూదాన, గ్రామదాన ద్యమాలకు సంబంధించిన బిల్లునుకూడా ఈ సమావేశంలో ప్రవేశపెడతారు,

ఆగస్టు 9వ తేదీన అసెంబ్లీ, ఎగువ సభల సంయుక్త సమావేశంలో గవర్నర్ ప్రసంగిస్తారు.

శ్రీ అల్లూరికి సంపూర్ణ స్వస్థత

హైదరాబాద్, జూలై 24

అఖిల భారత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారికి సంపూర్ణ స్వస్థత చేకూరడం వల్ల ఎర్రగడ్డ క్షయ ఆస్పత్రి నుంచి విడుదల చేయబడ్డారు. ఆయన ఇక్కడి నుంచి తిరుపతి వెళ్లారు. ఈ నెలాఖరు వరకు ఆయన అక్కడ ఉంటారు.

పి. సి. సి. లో తెలంగాణాకు ప్రత్యేక విభాగం

ప్రాంతీయ సంఘం అభ్యర్థన

హైదరాబాద్, జూలై 24

తెలంగాణాకు సంబంధించిన వ్యవహారాలను నిర్వహించటానికి గాంధీ భవనంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఒక ప్రత్యేక భాగం ఏర్పాటు చేయాలని గత 21వ తేదీన ఇక్కడ సమావేశమైన తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెస్ సంఘం విజ్ఞప్తిచేసింది. కొత్త విభాగం అసెంబ్లీ సభ్యుడు శ్రీ వాసుదేవనాయక్ అధీనంలో ఉంటుంది.

బొంబాయి కార్పొరేషన్ స్థాయీసంఘ అధ్యక్షునిపై విశ్వాస రాహిత్య తీర్మానం

బొంబాయి, జూలై 24

బొంబాయి పురపాలకసంఘస్థాయీ సంఘం అధ్యక్షుడు శ్రీ పి. టి. బోరాలె (సంయుక్త మహారాష్ట్ర సమితి)కి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ వారు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై ఈ రోజున అసంపూర్ణ చర్చ జరిగినది.

బాగ్దాద్ కూటమి భవిష్యత్తు

బ్రిటన్, అమెరికాలమధ్య విభేదాలు

లండన్, జూలై 24

బాగ్దాద్ కూటమియొక్క తక్షణ భవిష్యత్తు ఏమిటనే విషయంపై బ్రిటన్, అమెరికాల మధ్య తీవ్ర అభిప్రాయభేదాలు పొడసూపినట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

మాక్మిలన్ ప్రభుత్వం అభిప్రాయాలను ప్రకటించే రన్నర్వేటివ్ దినపత్రిక "డెయిలీ టెలిగ్రాఫ్" రాజకీయ విలేఖరి ఈ విషయాన్ని వెల్లడిస్తూ వచ్చే శుక్రవారంనాడు అమెరికా విదేశాంగ కార్యదర్శి డల్లెస్ లండన్‌కు రావడంవల్ల ఈ విభేదాలు బయటపడినవని వ్రాశాడు, అసలు డల్లెస్ ఎందుకు రావాలనుకుంటున్నాడో అర్థంకాకుండా ఉన్నదని ఆయన వ్రాశాడు,

బ్రిటన్ అభిప్రాయం ప్రకారం నూతన ఇరాక్ ప్రభుత్వం విధానాలగురించి ఇంకొంచెం సమాచారం తెలిస్తేనేతప్ప బాగ్దాద్ కూటమి భవిష్యత్తును నిర్ణయించటం సాధ్యంకాదు. కాని అమెరికా విదేశాంగ కార్యదర్శి ఈ కూటమిని టర్కీ, ఇరాక్, పాకిస్తాన్‌లతో కూడుకొన్న 'ఉత్తర ప్రాంత' కూటమిగా మార్చివేసి బ్రిటన్, అమెరికాలు దానిలో సహాయసభ్యులుగా ఉండాలని అభిప్రాయ పడుతున్నారు. అమెరికా ఆలోచనప్రకారం బాగ్దాద్ కూటమిలో ఇక అరబ్బులకు సభ్యత్వం ఉండదు.

అయితే ఈ కూటమిని ఈ దశలో ఇలా పునర్వ్యవస్థీకరించటం తొందరపడటమే కాగలదని బ్రిటన్ అభిప్రాయం.

బ్రిటిష్, అమెరికన్ వైఖరులలో భేదం ఈ ఒక్క విషయంలోనే కాదు. వచ్చే వారం లండన్‌లో జరగనున్న సమావేశం పేరు విషయంలో కూడా ఈ భేదం ప్రస్ఫుటంగా కనిపిస్తున్నది. అమెరికన్ వర్గాల వారు ఈ సమావేశాన్ని "బాగ్దాద్ కూటమి కౌన్సిల్" సమావేశమని అంటే, బ్రిటిష్ వారు ఇది మధ్య ప్రాచ్య పరిస్థితిని పరిశీలించడానికి ఆ ప్రాంత మంత్రులు జరుపుతున్న సమావేశం అని అంటున్నారు.

నిన్న లండన్‌కు ప్రయాణమై వెళ్ళవలసిన పాక్ ప్రధాని తన ప్రయాణాన్ని వాయిదా వేసుకొనడానికి కారణం కూడా బ్రిటిష్, అమెరికన్ దృక్పథాలలో భేదముండటమేనని ఇక్కడ భావించబడుతున్నది.

బాగ్దాద్‌లో వచ్చిన మార్పులపై ఈ సమావేశంలో పరిశీలన జరుగుతుందన్న విషయంపై మాత్రం ఎవ్వరికీ అభిప్రాయ భేదాలు లేవు.

ఈ సమావేశంలో ఇరాక్ ప్రభుత్వం పాల్గొనదన్న విషయంకూడాసుస్పష్టం. ఇరాక్‌కు సంబంధించినంతవరకు బాగ్దాద్ కూటమి రద్దయినట్టే.

లెబనాన్ అధ్యక్షుని ఎన్నిక

నిరవధికంగా వాయిదా వెయ్యబడినట్టు ప్రధాని ప్రకటన

బీరుట్, జూలై, 24

లెబనాన్ రాజ్యాంగం ప్రకారంనేడు జరుగవలసి ఉన్న నూతన అధ్యక్షుని ఎన్నిక అనిర్ణీతంగా వాయిదా వెయ్యబడినట్టు ప్రధాని శామీసోలా నేడు ప్రకటించాడు. దేశంలో తిరిగి శాంతి భద్రతలు ఎప్పుడు చేకూరుతాయో అప్పుడే ఎన్నిక లుక్కిజరుగుతాయని అహుళా సెప్టెంబర్ 24 ముందుగా అది సంభవించవచ్చునని ఆశిస్తున్నానని ఆయన అన్నాడు. ప్రధాన మంత్రి ప్రకటన స్పీకర్‌తోనవా పార్లమెంటు సభ్యులందరికీ ఎంతో ఆశాభంగం కలిగించినది.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, జూలై 24

ఆరంభ ధర	36.50
ముగింపు ధర	36.59

సమితి పరిశీలక దళం విస్తరణ

15,000 మంది సైనికులను పంపాలని లెబనాన్ ప్రభుత్వం కోరుతుందట

బీరుట్, జూలై 24

అమెరికన్ సేనలు ఉపసంహరింపబడిన పక్షంలో లెబనాన్‌కు సుమారు 15,000 మంది ఐక్యరాజ్యసమితిపోలీస్ సిబ్బందినిపంపడానికి ప్రయత్నాలు చేయవలసిందిగా బీరుట్ ప్రభుత్వం ప్రస్తుతం న్యూయార్కులోఉన్న తమ విదేశాంగ మంత్రి డాక్టర్ ఛార్లెస్ మలిక్‌ను ఆదేశించినది.

ఏడో కొద్దిపాటిసిబ్బందిని పంపినంతమాత్రాన లెబనాన్ ప్రభుత్వం సంతృప్తి పడజాలదని ముందుగానే సమితి ప్రధానకార్యదర్శి శ్రీ డాగ్ హేమర్ షెల్డుకు తెలియజేయటమే ఈకొత్త చర్య లక్ష్యమట.

గత మంగళవారంనాడు భద్రతామండలిలో జపాన్ తీర్మానంపై రష్యా వీటో ప్రయోగించిన తర్వాత వెంటనే ఒక ప్రకటనచేసి శ్రీ హేమర్ షెల్డు లెబనాన్‌లోని సమితి పరిశీలక దళం సంఖ్యను హెచ్చించడానికి చర్యలు తీసుకుంటానన్నారు. కాని ఆయన బహుశా పరిశీలక దళంవారు తమ నివేదికలో కోరినట్టు దాని సిబ్బంది సంఖ్యను 200కు పెంచడానికి, ఆయుధాలు లేని సైనికులను పంపడానికి రాత్రిపూట పర్యవేక్షణ జరపడానికి, గాను చీకటిలో ఫోటోలు తీయడానికి విశిష్ట పరికరాలు అమర్చబడిన విమానాల సదుపాయం చేయడానికి చర్యలు తీసుకుంటానని అన్నారేమో.

ఒకవేళ ప్రధాన కార్యదర్శి ఆ నివేదికలో కోరినట్టు చేయడానికి చర్యలు తీసుకో బోతున్నట్టయితే, కొత్త సంపబడనున్న ఆయుధాలు లేని సైనికుల సంఖ్య వారు కోరిన 15,000కంటె చాలాతక్కువగా ఉంటుందన్నమాట

పరిశీలకదళం సరిహద్దులోమూడింట రెండువంతుల భాగంపై పర్యవేక్షణ జరపగల్గటంలేదని లెబనాన్ ప్రభుత్వ ఛార్లెస్ మలిక్‌కు తెలియజేసినదట.

(రాయిటర్ సంస్థ పంపిన ఒకవార్తలో లెబనాన్ ప్రభుత్వం పరిశీలక బృందంతో తెగతెంపులు చేసుకున్నట్టు బీరుట్ వార్తా పత్రికలు ఈరోజు ఒక వార్తను ప్రచురించాయని తెలుపబడింది ఈ విషయాన్ని సమితి ప్రధాన కార్యదర్శికి తెలియజేయవలసిందిగా డాక్టర్ మలిక్‌కు ఉత్తర్వు ఇవ్వబడిందని, ఇలా తెగతెంపులు చేసుకోజానికి కారణం పరిశీలక బృందం సరిహద్దులో మూడింట రెండువంతుల భాగంపై పర్యవేక్షణ జరపలేక పోవటమేనని అ పత్రికలు వ్రాశాయట, ఈ వార్తలపై సమితి వర్గాలవారు కాని, ప్రభుత్వ వర్గాలవారు కాని ఎట్టి వ్యాఖ్యలు చేయటంలేదని రాయిటర్ వ్రాస్తున్నది)

ఇది ఇలా ఉండగా ఇంతకుపూర్వం పహరాపై ఉంటున్న అనేకమంది పోలీసువారు అమెరికన్ సేనలు రాగానే అదృశ్యమైపోయారు. తమతో కలిపిపోయారని తిరుగుబాటుదారులు ప్రకటించారు. కాని వారు తిరుగుబాటుదారులతో కలువలేదని ప్రభుత్వం ప్రకటించినది.

పరిశీలక దళంతో తెగతెంపులు

లెబనాన్ ప్రభుత్వ నిర్ణయం?

బీరుట్, జూలై 23

లెబనాన్‌లోని ఐక్యరాజ్య సమితి పరిశీలక బృందంతో ఇక ఎంతమాత్రం సంబంధం పెట్టుకోదలచుకోలేదని ప్రభుత్వం నిశ్చయించుకొన్నట్టు వార్తా పత్రికలు నేడు ప్రకటించినవి.

లెబనాన్‌లోనికి అన్యదేశాల సైనికులు, ఆయుధాలు అక్రమంగా చేరవేయబడకుండా చూడటానికి గాను భద్రతామండలి ఆదేశానుసారం పరిశీలక బృందం ఇక్కడ వ్యవహరిస్తున్నది.

భారతీయ కళా ప్రచురణల ప్రదర్శనం

సెప్టెంబర్ నెలలో ఏర్పాటు

హైదరాబాద్, జూలై 24

భారతీయ కళాప్రచురణ ప్రదర్శన మొకదానిని సెప్టెంబర్ నెలలో ఏర్పాటు చేయటానికి హైదరాబాద్ కళా సంఘం నిశ్చయించినది.

ప్రదర్శనం మూడు విభాగాలుగా విభజించబడుతుంది. భారతీయ కళలపై ప్రకటించబడే పుస్తకాలు ఒక భాగంలోను, భారతీయ కళలపై వ్రాయబడిన గ్రంథాలు మరొకభాగంలోను, భారతీయ కళలు ప్రతిఫలించే కేటలాగులు, డైరీలు, క్యాలండర్లు మూడవ భాగంలోను ప్రదర్శించబడతాయి.

"తమాషా" మహోత్సవాలు

బొంబాయి, జూలై 24

బొంబాయి రాష్ట్ర 'తమాషా' మహోత్సవ కమిటీ ఈ రోజున ఇక్కడ సమావేశమై రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో 'తమాషా ఉత్సవాలు' జరపాలని నిర్ణయించినది.

మూపికాలు, నయాపైసలు

సూరత్, జూలై 24

ఎలుకల బాధ ఎక్కువకాగా వాటిని సంహరించటానికిగాను సూరత్ మున్సిపాలిటీ ఇటీవల నయాపైసల ఉద్యమాన్ని తలపెట్టినది. దీని ప్రకారం చంపి గాని, చంపకుండా గాని పట్టి తెచ్చిన ప్రతి ఒక్క మూషికానికి మున్సిపాలిటీ అధికారులు రెండు నయాపైసలు చెల్లిస్తారు. ఉద్యమం ప్రారంభించబడిన కొద్ది రోజులలో 240 వేల మూషికాలు పట్టుబడ్డాయని మున్సిపాలిటీ అధికారి ఒకరు విన్న వెల్లడించాడు. అతగాడు అందజేసినసమాచారంప్రకారం ఒక్కొక్క మూషికాన్ని చంపటానికి మున్సిపాలిటీ అధికారులు 6 నయాపైసలు ఖర్చు పెడుతున్నారట. ఎలుకల్ని పట్టితెచ్చిన వారికి చెల్లించే బహుమతి, తర్వాత వాటిని నాశనం చేయటానికి అయ్యే ఖర్చు మొత్తం అంతాకలిపి.

భారత దేశానికి ప్రపంచ బ్యాంక్ అప్పు

డి. వి. సి. అభివృద్ధికి 250 లక్షల డాలర్లు

న్యూఢిల్లీ, జూలై 23

దామోదర్ లోయ కార్పొరేషన్ కార్య కలాపాలను విస్తరించడానికి ప్రస్తుత దశలో కావలసిన విదేశీయ మారక ద్రవ్యం ఖర్చుకుగాను ప్రపంచ బ్యాంకు ఈరోజున 250 లక్షల డాలర్లు అప్పు మంజూరుచేసిందని యీ రోజున ఇక్కడ ప్రకటన వెలువడింది.

1950లో ప్రపంచబ్యాంకు ఒకఅప్పు, తిరిగి 1958లో మరొక అప్పు మంజూరు చేసింది. భారత ప్రభుత్వ ప్రార్థనపై కొంత అప్పును రద్దుచేయగా మిగిలి ఉన్నఅప్పు దాదాపు 230 లక్షలడాలర్లు.

(మిగతా 4వ పేజీలో)

పాకిస్తాన్ మిశ్రమ మంత్రివర్గంలో మార్పులు సంభవం

నూన్ లండన్ ప్రయాణం వాయిదా

కరాచీ, జూలై 23

పాకిస్తాన్ మిశ్రమ మంత్రివర్గంలో మార్పులు సంభవమని, వీటికి సంబంధించి రాజధానిలో అతి తీవ్రంగా రాజకీయ మంతనాలు జరుగుతున్నందువల్ల బాగ్దాద్ కూటమి సమావేశంలో పాల్గొనటానికి గాను లండన్ వెళ్ళవలసి ఉన్న పాకిస్తాన్ ప్రధాని శ్రీ ఫిరోజ్ ఖాన్ నూన్ తన ప్రయాణాన్ని రద్దుచేసుకొన్నారని తెలుస్తున్నది.

అత్యవసరమైన పనులు ఉన్నందువల్ల శ్రీ నూన్ లండన్ ప్రయాణం రెండు రోజులు వాయిదా వేయబడినట్టునేడొక అధికార ప్రకటనలో వెల్లడించ బడినది.

నేడు కేంద్ర మంత్రివర్గం సమావేశమై మూడుగంటలపాటు చర్చలు జరిపిన అనంతరం పై ప్రకటన వెలువడినది. ఈలోగా, తూర్పుపాకిస్తాన్‌లో తిరిగి మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయటానికి సంబంధించి ఇక కొద్దిరోజుల్లో కేంద్ర ప్రభుత్వం ఏదోఒక నిర్ణయాన్ని ప్రకటిస్తుందని వార్తలు వినవస్తున్నవి ఈ విషయానికి సంబంధించి, ఎట్టి నిర్ణయం జరిగినా, దానియొక్క ప్రభావం కేంద్ర మిశ్రమ మంత్రి వర్గంపై తప్పకుండా ఉంటుందన్నది సుస్పష్టమే.

టెహరాన్ నుంచి పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ ఇస్కందర్ మీర్జానున్న కరాచీ చేరుకొన్న కొద్ది గంటలలోనే రాజకీయ వర్గాలలో హడావిడి ఎక్కువైనది, నిన్న ప్రారంభమైన మంతనాలు నేడు కూడా ఎడతెరిపి లేకుండా సాగుతున్నవి. తూర్పు పాకిస్తాన్ అవామీ లీగ్ నాయకులు నేడు రెండవ దఫా అధ్యక్షుడు మీర్జాను, ప్రధాన మంత్రి శ్రీ ఫిరోజ్ ఖాన్ నూన్‌ను కలుసుకొని వారితో సంభాషణలు జరిపారు. కృషిక్ శ్రామిక్ పార్టీనుంచి మరో కొంతమందిని చేర్చుకొని కేంద్రమంత్రివర్గాన్ని విస్తృతం చేయాలన్న ఉద్దేశంతో ఈ సంప్రదింపులు జరుగుతున్నట్టు అభిజ్ఞ వర్గాల వారు భావిస్తున్నారు.

నిరాశ పడకండి!



అది సహజమే, తెల్ల శిరోజములు మీ రూపును కళంకపర్చును కాని మీరు నిరాశ జెంద నక్కర్లేదు. లక్షలాది జనుల పలె, లోమ వ్యాధి పడుచుదనంగాను సొగసుగాను వుండండి.

లోమ

వెంద్రుకలను సహజంగా నలుపుచేయు జగత్ప్రసిద్ధమైనది.

:- సోల్ ఏజెంట్లు :-
ఎమ్. ఎమ్. అంబటీవాలా అహమదాబాద్ 1.
ఏజెంట్లు, పి. పరోక్షమ్ అండ్ కో., బొంబాయి 2. Tel: 30575

ఏజంట్లు. పటేల్ & కో, కింగ్స్‌వే. సికింద్రాబాద్. ఎగుమతులకు సంబంధించిన వివరాలకు ఎమ్.ఎమ్. అంబాటీ వాలా, అహమదాబాద్-1 వారితో సంప్రదించండి.

మన్నుకట్టుపని మరియు పోయినబట్టలు వేయుట ఉచితంగా చేయబడును

ఫైషన్స్ ఎలక్ట్రిక్ డ్రైక్లీనర్స్

విళంబి నామ సంవత్సరం
శుక్రవారం, జూలై 25, 1958
అధిక శ్రావణ శుద్ధ నవమి, నవమి ఉ॥ 5-45, దశమి తె॥ 3-30
విశాఖ సా॥ 6-32
వర్జ్యం రా॥ 10-19

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు	
సంపాదక వర్గం	4508
మేనేజ్‌మెంట్	4950

శుక్రవారం, జూలై 25, 1958

కాంగ్రెస్ వాదుల కర్తవ్యం

ఆంధ్రప్రదేశ్ మొత్తం మీద రెండులక్షల మందిని కాంగ్రెస్ సభ్యులుగా చేర్పించాలని ఇటీవల గాంధీ భవనంలో జరిగిన జిల్లా కాంగ్రెసు సంఘాల అధ్యక్షు, కార్యదర్శుల సమావేశంలో ఒక నిర్ణయం జరిగినది. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు మొదలు కొని సామాన్య కార్యకర్త వరకు కాంగ్రెసు వాదులు యావన్మంది దీక్ష పూని పని చేసినట్లయితే రెండు లక్షల మందిని కాంగ్రెసు సభ్యులుగా చేర్పించటం కష్టంకాదు. అయితే, సభ్యులను చేర్పించటం కన్న సభ్యులు చేరేటట్టు చేయటం మంచిది. సంస్థలో కీలకస్థానాలను నాస్తగతం చేసుకుందామనే ఉద్దేశంతో కొంత మంది సభ్యత్వ రుసుములను తామే చెల్లించి, తమ చెప్పు చేతల్లో ఉన్న వారిని సభ్యులుగా చేర్పించిన ఉదంతాలు లేకపోలేదు. ఇట్టి అవినీతి కరమైన పద్ధతుల ద్వారా చేర్పించబడిన సభ్యులు కేవలం కౌరవ సంతానంతో సమానమని వేరే చెప్పవలసిన పని లేదు. ఈ విధమైన అక్రమ పద్ధతులను ఎంత మాత్రం సహించబోమని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రంగారెడ్డిగారు తీవ్రంగా హెచ్చరించటం ముదావహం. అయితే, సభ్యత్వ జాబితాలు తయారయ్యే వరకు వేచి ఉండటం కన్న అటువంటి అక్రమాలు జరగకుండా చూడటానికి ముందుగానే తగిన నివారణోపాయాలు నిపెట్టడం వాంఛనీయం. పదవీ వ్యామోహపరులు, స్వార్థ పరులు, అభివృద్ధి నిరోధక శక్తులు కాంగ్రెసులో ప్రవేశించకుండా చేయాలంటే, సభ్యత్వం విషయంలో తగు కట్టుదిట్టాలు చేయటం అవసరం. డబ్బు కోసం కక్కుర్తిపడి ఓట్లను అమ్మేటటు వంటి సభ్యులు 5 లక్షల మంది ఉండటం కన్న నిజంగా కాంగ్రెసు పట్ల భక్తి విశ్వాసాలు కలవారు ఒక లక్ష మంది ఉన్నా చాలు. కాంగ్రెస్‌లో సభ్యులు చేరేటట్లు చేయాలనటంలో మా అంతర్యం ఇదే.

పరిపాలన ప్రజా రంజకంగాను, సంస్థ నిర్వహణ సమర్థవంతంగాను, ఉన్నట్లయితే సభ్యత్వానికి సంబంధించిన లక్ష్యాన్ని అతి సులభంగా సాధించ వచ్చును. పూర్వం కాంగ్రెసు సంస్థకు, కాంగ్రెస్ ప్రభుత్వానికి మధ్య పొత్తు కుదరక పోవటం వలన కాంగ్రెసు వాదులు వక్ర మార్గాలను చేపట్టడం జరిగినది. అదృష్ట వశాత్తు, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో అట్టి బెడద లేదు. కాంగ్రెసు ప్రభుత్వం, కాంగ్రెసు సంస్థ భుజ, భుజం కలిపి పని చేస్తున్న ఫలితంగా, శ్రీ సంజీవరెడ్డి మంత్రి వర్గం అభ్యుదయ కరమైన అనేక సంస్కరణలను, కార్యక్రమాలను చురుకుగా సాగించగలుగుతున్నది. ప్రభుత్వ దృక్పథం, ప్రభుత్వం తల పెట్టిన కార్యక్రమాల మూలంగా రాష్ట్రంలో కాంగ్రెసు పలుకుబడి ఎన్నో రెట్లు పెరిగిందనటంలో సందేహం లేదు.

అయితే, బృహత్తర అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించటం ఎంత అవసరమో స్థానిక ప్రజల అవసరాలు తీర్చబడటం, కాంగ్రెసు వాదులు ప్రవర్తన నిష్కళంకంగా ఉండటం కూడా అంత ముఖ్యం. నిజానికి ఈ రెండు విషయాలలోను తగినంత శ్రద్ధ వహించకపోవటం వల్లనే, ప్రభుత్వాలు చేస్తున్న కృషి రాణించకుండా ఉన్నది. లంచగొండితనాన్ని నిర్మూలించటానికి, స్థానిక్న ప్రజల కష్ట నిష్టురాలను తొలగించటానికి ప్రభుత్వం, పార్టీ కార్యకర్తలు మరింత తీవ్రంగా కృషిచేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

తాత్కాలిక యూనియన్ భాషా కమిటీ రద్దు

హైదరాబాద్, జూలై 28

తాత్కాలిక యూనియన్ భాషా కమిటీని రద్దు చేసినట్లు కమిటీ సంధాన కర్త శ్రీ సి. వి. సారథి నేడు ప్రకటించారు. శ్రీ సి రాజగోపాలాచారి ప్రసంగించిన యూనియన్ అధికార భాషా సమ్మేళనాన్ని ప్రతిఘటించడానికి ఈ కమిటీ తాత్కాలికంగా స్థాపించబడింది. యూనియన్ అధికార భాషా సమ్మేళనం ప్రజాభిప్రాయాన్ని ప్రకటించక పోవడం వల్ల అది ఆమోదించిన తీర్మానాలు నక్రమమైనవి కావని రద్దవడానికి పూర్వం కమిటీ ఒక తీర్మానం చేసింది.

విడుదలైన ఖైదీలకు జెయిన్ మునుల ఉద్బోధ

హైదరాబాద్, జూలై 28

ఇప్పుడు నగరంలో ఉన్న ముగ్గురు జెయిన్ మునులు విడుదలయిన ఖైదీలూ, ఆంధ్రప్రదేశ్ విడుదలైన ఖైదీల సహాయ సంఘం పాలకవర్గ సభ్యులూ సమావేశమైయున్న సభలో ఉపన్యసించారు. విడుదలైన ఖైదీలను సరియైన దోవలో పెట్టే పద్ధతులను మునులు వివరించారు. సంఘంలో సుఖంగా జీవించడానికి శీలమే ప్రధానం గనుక, శీలాన్ని పెంపొందించుకోవాలని వారు విడుదలయిన ఖైదీలకు ఉద్బోధించారు.

సైకిల్‌తో అదృశ్యమైన హోటల్ నౌకరు

హైదరాబాద్, జూలై 28

హోటల్ నౌకరు ఒకడు అమ్మకానికిగాను తనకి ఇచ్చిన రొట్టెలను పారవేసి సైకిలుతో పరారీఅనాడని నేడు ఇక్కడ తెలిసింది:

నిన్న నగరంలోని ఒక సందులో ఒక రొట్టెల బుట్టపడిఉంది. దారిన పోయే వారు ఇదేమాత్రమనిఅనుకున్నారు బుట్టలోని రొట్టెలు తీసుకోడానికి మొదట సందేహించారు. కాని ధైర్యశాలులు త్వరలోనే దాన్ని ఖాళీచేశారు. విచారణచేయగా ఈక్రింది సంగతులు తెలిసినవి.

స్థానిక హోటల్ నౌకరుకు అమ్మకానికిగాను 50 రొట్టెలు ఇచ్చారు. ఆ రొట్టెలను అతగాడు ఒక బుట్టలో పెట్టుకొని, తన కివ్వబడిన సైకిలు మీద బయిలుదేరి వెళ్ళాడు. ఒక సందులో ఆరొట్టెల బుట్టను పారవేసి సైకిలుతో అదృశ్యమైనాడు. నగర పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆనౌకరు కోసం పోలీసులు వెతుకుతున్నారు.

అదిలాబాదుకు సోషలిస్టు నాయకుల ప్రయాణం

హైదరాబాద్, జూలై 28

సోషలిస్టు శాసన సభ్యుడు శ్రీ గోపిడి గంగారెడ్డి అరెస్టు సందర్భాన రాష్ట్ర శాసన సభ్యులు శ్రీ వై. ఎస్. రావు, శ్రీ కే. రామలింగారెడ్డి అదిలాబాద్ జిల్లాలోని మహాగోవ్‌కు బయలు దేరివెళ్ళారు.

నెహ్రూను ఆహ్వానించాలని క్రుశ్చేవ్ పరతు

భద్రతామండలి ప్రత్యేక సమావేశంలో పాల్గొనటానికి అంగీకారం

లండన్, జూలై 28

భారత ప్రధాని శ్రీ నెహ్రూను, ఆయనతో పాటు అరబ్ దేశాల ప్రతినిధులను కూడా ఆహ్వానించిన పక్షంలో, భద్రతా మండలి శిఖరస్థాయి సమావేశంలో పాల్గొనటానికి సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్‌కు ఎట్టి అభ్యంతరం లేదని మాస్కో రేడియో నిన్నరాత్రి ప్రకటించినది.

సమావేశం వచ్చే సోమవారం నాడు జరగాలని క్రుశ్చేవ్ సూచించినట్లు కూడా మాస్కో రేడియో వెల్లడించినది.

అంతకు మునుపే ఇతర వివరాలు వేటిని వెల్లడించలేదు

(దీనికి సంబంధించిన ఒక లేఖను సోవియట్ ప్రతినిధి ఆర్కాడే సొబలోవ్ నేడు ఐక్య రాజ్యసమితి కార్యదర్శి హేమర్‌షెల్‌కు అందజేశాడు.)

తర్వాతమాస్కో రేడియో తిరిగి మరొక ప్రకటనలో "క్రుశ్చేవ్ తన అంగీకారాన్ని ఒక లేఖ ద్వారా అమెరికా అధ్యక్షునికి తెలియ జేసినట్టు" వెల్లడించినది.

ప్రస్తుత తీవ్రపరిస్థితిని గుర్తించి, భద్రతామండలి శిఖర స్థాయి సమావేశంలో పాల్గొనటానికి సోవియట్ ప్రభుత్వం తన అంగీకారాన్ని ప్రకటిస్తున్నదని క్రుశ్చేవ్ ఆ లేఖలో పేర్కొన్నాడట.

బ్రిటన్ సంతృప్తి

లండన్, జూలై 24

భద్రతామండలి శిఖర స్థాయి సమావేశంలో పాల్గొనటానికి క్రుశ్చేవ్ అంగీకరించినందుకు బ్రిటిష్ అధికారులు నేడు సంతృప్తిని ప్రకటించారు. శిఖర స్థాయి సమావేశానికి సంబంధించిన ఈ సూచనను బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ నిన్నటిదినం ఒక లేఖలో క్రుశ్చేవ్‌కు తెలియజేశాడు.

క్రుశ్చేవ్ అంగీకారానికి సంబంధించి మాస్కో రేడియో ప్రకటన తప్ప అధికారికంగా ఇంతవరకు సోవియట్ ప్రధానినుంచి మాక్మిలన్‌కు ప్రత్యుత్తరం ఏదీ అందలేదు. క్రుశ్చేవ్ నుంచి లాంఛనంగా ఒక లేఖ అందేవరకు ఈ విషయంపై ఇంక ఎటువంటి వ్యాఖ్యానం చెయ్యనని బ్రిటిష్ విదేశాంగ శాఖ ప్రతినిధి అన్నాడు. అయితే క్రుశ్చేవ్ షరతు అంగీకరించబడేదీ లేనిదీ ఇదమిద్ధంగా తెలియటం లేదు. బ్రిటిష్ వర్గాల వారైతే సభ్యులు కానివారిని ఆహ్వానించే విషయాన్ని భద్రతా మండలి వారే తేల్చవలసి ఉంటుందని అంటున్నారు.

బ్రిటన్ మట్టుకు ఇండియా, అరబ్ దేశాల ప్రతినిధులు ఆహ్వానించబడాలనే కోరుతున్నట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

వాషింగ్టన్ వైఖరి

భద్రతామండలి శిఖర స్థాయి చర్చలలో పాల్గొనటానికి క్రుశ్చేవ్ అంగీకరించినట్టు మాస్కో రేడియో ప్రకటించటంతో అమెరికా అధికారులు హడావిడిగా సమావేశాలు జరిపి సంప్రదింపులు ప్రారంభించారు

సోవియట్ యూనియన్ నుంచి సమాధానం కోసం అధికారులు చాలా ఆసక్తితో వేచికూర్చున్నారు. మాస్కో రేడియో తన ప్రకటన ప్రారంభించటంతో వెంటనే తొందర తొందరగా సంప్రదింపులు ప్రారంభమైనాయి.

సమావేశానికి ప్రధాని నెహ్రూను ఆహ్వానించాలన్న షరతు ఇంచుమించు ఆమోదించబడినట్టే అని భావించబడుతున్నది. అరబ్ ప్రతినిధుల విషయం ఇంకా తెలియదు,

భద్రతా మండలి చర్చించ బోయే విషయాలలో ప్రత్యేకించి ఆసక్తి ఉన్న వారిని సమావేశాలకు ఆహ్వానించటం (ఓటు హక్కు లేకుండా) పరిపాటే కనుక అరబ్ ప్రతినిధుల విషయంలో అట్టే అంతఆవశ్యం ఉండక పోవచ్చునని పరిశీలకులు అంటున్నారు.

మాస్కో ప్రకటనపై వైట్‌హౌస్ ప్రెస్ కార్యదర్శి జేమ్స్ హాగర్టీ వెంటనే ఎటువంటి వ్యాఖ్యానం చెయ్యలేదు

డిగాల్ ధోరణి

పారిస్, జూలై 28

భద్రతామండలి స్థాయిలో శిఖరాగ్ర సమావేశం జరగటానికి డిగాల్ సుముఖంగా లేడని ఆయన సన్నిహిత వర్గాల వారు అంటున్నారు. అయితే బ్రిటిష్ ప్రధానిచేసిన ఈ ప్రతిపాదనను క్రుశ్చేవ్ అంగీకరించి, ఇతరత్రా కూడా అటువంటి సమావేశానికి ఆసక్తి వెల్లడించబడిన పక్షంలో ఎట్టి కొత్త ప్రతిపాదన నైనా ఆయనపరిశీలించవచ్చునని వారు అన్నారు.

సమితి ఆధ్వర్యంలో న్యూయార్క్‌లో గాక మరెక్కడైనా శిఖరాగ్ర సమావేశం జరగటానికి అవకాశం ఉన్నది. ఫ్రాన్స్ ప్రత్యేకించి అటువంటి సమావేశం జెనీవాలో జరగటానికి ఇష్టపడుతుందని వారు అన్నారు.

మధ్య ప్రాచ్య సమస్యకు సంబంధించిన పరిష్కారంలో ఒక అంశంగా లెబనాన్‌ను స్విట్జర్లాండ్, లేక ఆస్ట్రియా మాదిరి ఒక తటస్థ రాజ్యంగా చెయ్యాలని ఫ్రాన్స్ ఒక పథకాన్ని ఆలోచిస్తున్నట్టు కూడా వారు అన్నారు.

సమితి కార్యదర్శితో భారత ప్రతినిధి చర్చలు

ఐక్యరాజ్యసమితి, జూలై 24

భద్రతామండలి శిఖరాగ్ర చర్చలలో పాల్గొనటానికి క్రుశ్చేవ్ అంగీకరించినట్టు మాస్కో రేడియో ప్రకటించిన తరువాత ఐక్యరాజ్య సమితిలో ఇండియా శాశ్వత ప్రతినిధి శ్రీ ఆర్థర్ లాల్ నిన్నరాత్రి సమితి కార్యదర్శిని కలుసుకొని ఆయనతో కొన్ని విషయాలు చర్చించారు. నార్వేఉప విదేశాంగ మంత్రి హాన్స్ ఎన్‌గెల్ కూడా హేమర్ షెల్డును కలుసుకొన్నారు. చర్చించ దల్చుకొన్న ప్రధాన విషయం లెబనాన్‌లో సమితి సేనలను ఎక్కువ చేయటానికి సంబంధించి హేమర్ షెల్డ్ రూపొందిస్తున్న పథకాన్ని గూర్చి అయినప్పటికీ ప్రత్యేకించి నిన్న రాత్రి వారు క్రుశ్చేవ్ సమాధానంపై చర్చ జరిపి ఉంటారని భావించబడుతున్నది.

దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశం

త్రివేండ్రంలో సెప్టెంబర్ నెలలో జరుగగలదట

హైదరాబాద్, జూలై 28

ఆంధ్రప్రదేశ్, మద్రాస్, కేరళ రాష్ట్రాలలో ఏర్పడిన దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశం సెప్టెంబర్ నెలలో త్రివేండ్రంలో జరగవచ్చునని అధికారపూర్వకంగా తెలుస్తున్నది.

మండలి సభ్యత్వ రాష్ట్రాలన్నిటికి ఒకే పోలీస్ శాఖను ఏర్పాటు చేయాలన్న అంశం మండలి చర్చించనున్న విషయాలలో ఒకటి. జూలై 11 వ తేదీనుంచి మండలి ఉపాధ్యక్షులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, కార్యదర్శిగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ పాయి గార్లు వ్యవహరిస్తున్నారు, జూలై 11వ తేదీవరకు ఉపాధ్యక్ష పదవిని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్, కార్యదర్శిగా మద్రాసు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యనాథన్ గార్లు నిర్వహించారు.

ప్రాంతీయ మండలి కార్యాలయం మాత్రం మద్రాసులోనే ఉంటుంది.

ప్రకాశ్ నగర్ దేవాలయం వార్షిక ఎన్నికలు

హైదరాబాదు, జూలై 28

ప్రకాశ్ నగర్ మహాదేవ్, హనుమాన్ దేవాలయ మేనేజింగ్ కమిటి అధ్యక్షుడుగా అడ్వొకేట్ శ్రీ కె. రంగారావుగారు 1953-59 కి ఎన్నుకొనబడినారు. శ్రీ సి. జగత్ దాస్ ఉపాధ్యక్షుడుగాను, శ్రీ బాబూరావు కార్యదర్శిగాను, శ్రీ గోపాలస్వామి సంయుక్త కార్యదర్శిగాను, శ్రీ గణేశ్ కోశాధికారిగాను ఎన్నికైనారు.

ఒక కార్యవర్గాన్ని గూడా ఎన్నుకోడమైనది.

పశ్చిమ జర్మనీ ప్రభుత్వ స్కాలర్‌షిప్పులు

న్యూఢిల్లీ, జూలై 20

పశ్చిమ జర్మనీ ప్రభుత్వ స్కాలర్‌షిప్పులూ, హాంబర్గ్ (పశ్చిమజర్మనీ) వాణిజ్య మండలి స్కాలర్‌షిప్పులూ, ఫ్రీ హాన్సిటిక్ సిటీ ఆఫ్ హాంబర్గ్ (పశ్చిమ జర్మనీ) స్కాలర్ షిప్పులూ హాంబర్గ్ విశ్వ విద్యాలయ విద్యార్థుల సంఘం స్కాలర్ షిప్పులూ పొందిన వారి పేర్లను కేంద్రవైజ్ఞానికపరిశోధనల, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార రీత్యా ప్రకటించినది.

సంక్షిప్త వార్తలు

వాషింగ్టన్, జూలై 28

ఇరాక్‌లోని అమెరికా తన సేనలను తరలించదని ఉప విదేశాంగ మంత్రి ఎమ్-కి ట్రైయన్ పార్టర్ హామీ ఇచ్చినట్టు డెమాక్రటిక్ పార్టీకి చెందిన సెనేటర్ విలియమ్‌పుల్ బ్రైట్ నిన్నటి దినం ఇక్కడ అన్నారు.

o o o

బీరుట్, జూలై 28

72 గంటలలోగా దేశం విడిచి వెళ్ళిపోవాలని లెబనాన్‌లోని సమైక్య అరబ్ రిపబ్లిక్ రాయబారి అబ్దుల్ హమీద్ గలీబ్‌కు నేడు ఆదేశం ఇవ్వబడినది. ప్రతిపక్షాలతో సంబంధాలు పెట్టుకొంటున్నాడన్న కారణంపై లెబనాన్ ప్రభుత్వం అతనిని గత వారం దేశంలో ఉండటానికి వీలులేని వ్యక్తిగా నిర్ణయించిన విషయం పాఠకులకు విదితమే.

సమైక్య అరబ్ రిపబ్లిక్ రాయబార కార్యాలయంలోని ఏడుగురు అధికారులను లెబనాన్ ప్రభుత్వం గత నెలలో బహిష్కరించినది.

o o o

అమన్, జూలై 28

ముగ్గురు సభ్యులతో ఏర్పడిన ఇరాక్ సర్వసత్తాక సంఘం నుంచి ఒక సభ్యుడు (సయ్యద్ ఖలీద్ అల్ నజ్రాబాదీ) విడిపోయి ఉత్తర ఇరాక్‌లోని కొండజాతుల వారితోను, పైసల్ రాజు భక్తులైన సైనికులతోను కలిసిపోయినట్టు జోర్డాన్ రేడియో నిన్న రాత్రి వెల్లడించిన వార్తలను ఒట్టి తెలుస్తున్నది

o o o

టెల్ అవివ్, జూలై 28

జోర్డాన్‌కు పెట్రోల్ మోసుకొని వెళ్ళుతున్న బ్రిటిష్ విమానాలు ఇజ్రాయిల్ మీదుగా ప్రయాణం చేయటానికి వీలు లేదని వెంటనే అది నిలిపివేయబడాలని ఇజ్రాయిల్ ప్రభుత్వం బ్రిటన్‌కు తెలియజేసినట్టు విశ్వసనీయ వర్గాలవారు నిన్నటి దినం ఇక్కడ అన్నారు. అదిలోజరిగిన ఒప్పందంలో ఇజ్రాయిల్ విమాన మార్గాన్ని కొంత వరకు మాత్రమే ఉపయోగించుకోవాలని ఉన్నదని, ఆ హద్దు ఇప్పటికే అతిక్రమించబడినదనీ ఇజ్రాయిల్ ప్రభుత్వం అంటున్నదట.

o o o

అమన్, జూలై 28

తిరుగుబాటు సమయంలో ఇరాక్, జోర్డాన్ ఫెడరేషన్‌కు సంబంధించిన విషయాలపై చర్చలకుగానుబాగ్దాద్‌లో ఉండిపోయిన మరొక జోర్డాన్ నాయకుడుకూడా హత్యకాబడినట్టు అధికారికంగా నేడు ఇక్కడ వెల్లడించ బడినది.

అతనిపేరు ఖోలేసీఎల్ బైరీ ఫెడరేషన్‌లో విదేశాంగ మంత్రి బాగ్దాద్ వెళ్ళిన మరిఇద్దరు జోర్డాన్ మంత్రులకు కూడా ఇదే గతి పట్టినట్టు ఇంతకు ముందే వెల్లడించబడినది.

o o o

భాగల్‌పూర్, జూలై 28

ఇక్కడికి సమీపంగా కొల్‌గాంగ్ కాలానాలోని ఎక్‌బారీ అనే గ్రామంలో కొందరు ప్రజలు పెద్ద గుంపుగా బైర్లేరి మార్కెట్ లోని దుకాణాలన్నిటినీ నిన్నటి దినం దోచుకొన్నట్టు వార్తలు వచ్చినవి. భాగల్‌పూర్‌లోని ఒక అధికారి వెంటనే అక్కడికి కొందరు పోలీసులను తీసుకొని వెళ్ళినాడట. సంఘటనకు కారణాలుగాని, తదితర వివరాలుగాని తెలియవు.

పాఠ్య గ్రంథాల కమిటీకి పుస్తకాల సమర్పణ

ఆగస్టు 15వ తేదీ వరకు వ్యవధి పొడిగింపు

హైదరాబాద్, జూలై 22

1958 అక్టోబరులో జరిగే పాఠ్య గ్రంథాల కమిటీ సభ పరిశీలనకు పుస్తకాలను సమర్పించే తేదీ ఆగస్టు 16వ తేదీ వరకూ పొడిగించ బడింపని ఒక ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది. పుస్తకాల సమర్పణకు ఇంక వ్యవధి ఇవ్వబడదు. "పుస్తకాలను కింగ్‌కోఠీ రోడ్డు మంజిల్'లోఉన్న ఆంధ్రప్రదేశ్ నిజామత్ ప్రభుత్వ పరీక్షల కమిషనరుకు ఆగస్టు 16వ తేదీ సాయంత్రం 5 గంటలలోపుగా చేరాలని ప్రకటన తెలుపుతున్నది

సికింద్రాబాద్ కార్పొరేషన్ మేయర్ ఎన్నిక

సికింద్రాబాద్, జూలై 28

సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నిక జూలై 31 వ తేదీన జరుగుతుంది. ఇప్పుడు మేయర్‌గా ఉన్న శ్రీ ఏ. విశ్వనాథరావుగారు 1957 జూలై 17 వ తేదీన ఎన్నికైనారు.

యావజ్జీవ కారాగార శిక్షరద్దు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు

హైదరాబాదు, జూలై 22

ఛోటా నిరంజన్ బీ అనే స్త్రీ జహాంగీర్ అనేపిల్లవాణ్ణి హత్య చేసిందనే నేరం ఋజువైందని చెప్పుతూ నల్గొండ సెషన్సు జడ్జి అస్త్రీకి విధించినయావజ్జీవ చెరసాల శిక్షను హైకోర్టు డివిజన్ బెంచివారు ఈ రోజున రద్దుచేశారు ముద్దాయిని చెరసాలనుంచి విడుదల చేయాలని న్యాయమూర్తి పి జె రెడ్డి సంజీవరావు నాయుడుగారలతో కూడిన ఈ డివిజన బెంచి ఉత్తరువు చేసింది.

ఎఱ్ఱగడ్డ ఉన్మాదవైద్యశాల మెడికల్ ఆఫీసరు సాక్ష్యాన్ని అనుసరించి ముద్దాయి పిచ్చిదని తేలిందని న్యాయమూర్తులు అన్నారు, సాక్ష్యాన్నిబట్టి నేరం ఋజువు కాలేదని అన్నారు.

ప్రాసిక్యూషన్ కథనాన్ని అనుసరించి ముద్దాయి ఛోటినిరంజన్ బీ తన అక్క బడినిరంజనబీ ప్రోత్సాహంపై 1956 జూన్ 11వ తేదీన మహమ్మద్ కాసిమ్‌కుమారుడైన జహాంగీర్ అనే 7 ఏళ్ళ పిల్లవాణ్ణి మాయమాటలు చెప్పి తీసుకొని పోయి ఒక బావిలో ముంచివేశింది. ఛోటినిరంజన్ బీ పిచ్చిదవడం వల్ల ఆమెపై ఎట్టి చర్యా తీసుకొనబడదనే నమ్మకంతో ఈ నేరం చేయడానికి ఆమెను బడినిరంజన్ బీ ప్రోత్సహించిందని ప్రాసిక్యూషన్ వారు ఆరోపణ చేశారు. కుటుంబ కలహాలవల్ల ఈ నేరం జరిగిందన్నారు.

ఈ పిల్లవాణ్ణి బావిలో ముంచివేయడాన్ని రాములు అనే పిల్లవాడుచూచి ప్రాసిక్యూషన్ సాక్షిగా బుచ్చయ్యకు తెలిపాడు. బుచ్చయ్య పిల్లవాడి తండ్రి కాసిమ్‌కు తెలిపాడు. పోలీసులకు తెలియజేయగా జహాంగీర్ శవాన్ని వారు పైకితీసి ముద్దాయిపై కేసు పెట్టారు.

ఢక్కాలోని భారత దౌత్యాధికారిని వెనక్కి పిలిపించాలట

పాకిస్తాన్ కోరినట్టు వార్త

కరాచీ, జూలై 28

ఢక్కాలోని భారత డెప్యూటీ హైకమిషన్ కార్యాలయంలో ప్రథమ కార్యదర్శిగా పని చేస్తున్న శ్రీ ఎ కె. సేన్‌ను అక్కడి నుంచి తొలగించాలని పాకిస్తాన్ ప్రభుత్వం కోరినట్టు అధికార వర్గాల వారు నేడు ఇక్కడ అన్నారు.

అభ్యంతరకరమైన కార్యక్రమాలలో పాల్గొంటున్నాడన్న కారణాలపై శ్రీ సేన్‌ను తొలగించాలని పాకిస్తాన్ ప్రభుత్వం కోరినట్టు పాకిస్తాన్ రేడియో నేడు ప్రకటించినది. ఢక్కాలోని కొందరు వ్యక్తులతో శ్రీ సేన్ - వారిని భారత దేశం వైపు త్రిప్పుకునే ఉద్దేశంతో సంబంధాలు పెట్టుకొంటున్నాడని కూడా పాకిస్తాన్ రేడియో ఆరోపించినది.

అయితే పాక్ ప్రభుత్వం తలపెట్టిన ఈ చర్య కేవలం ప్రతీకారం కోసం జరిగినదని విశ్వసనీయ వర్గాల వారు అంటున్నారు నాగజాతి వారితో కలిసి కుట్రపన్నుతున్నాడన్న కారణంపై విల్లాంగ్‌లోని పాక్ అసిస్టెంట్ హైకమిషనర్ అటుల్లాను వెంటనే వెనక్కి పిలిపించుకోవాలని భారత ప్రభుత్వం గత వారం పాకిస్తాన్‌ను కోరినది. అటుల్లా నేరాన్ని నిరూపించటానికి ప్రాథమికమైన ఋజువులు ఉన్నాయని కూడా భారత ప్రభుత్వం ప్రకటించినది. పాక్ ప్రభుత్వం దీనికి ప్రతీకారంగా శ్రీ సేన్‌ను తొలగించాలని కోరినట్టు విశ్వసనీయవర్గాల వారు అంటున్నారు విల్లాంగ్‌లోని పాక్ డెప్యూటీ కమిషనర్ సాగిస్తున్న కుట్ర కు సంబంధించి అస్సామ్ ముఖ్యమంత్రి శ్రీ ఛాలిహా మరి కొన్ని రహస్యాలను కూడా వెల్లడించాడు, నాగా ప్రాంతాన్ని పాకిస్తాన్‌తో కలిపివేయటానికి ఒప్పుకొంటే భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా నాగజాతి నాయకులకు సహాయపడతానని అటుల్లా లేఖలు వ్రాసినట్టు అస్సామ్ ముఖ్యమంత్రి వెల్లడించారు. వారికి సంబంధించిన డాక్యుమెంట్లు పట్టుబడ్డాయని కూడా ఆయన అన్నాడు.

అయితే శ్రీ సేన్ తొలగింపు విషయంపై పాక్ ప్రభుత్వంనుంచి అధికారికమైన లేఖగాని, వర్తమానంగాని ఢక్కాలోని భారత డెప్యూటీ హైకమిషన్ కార్యాలయానికి ఇంత వరకు జేరలేదని ఢక్కానుంచి వచ్చిన ఒక వార్త తెలుపుతున్నది.

సంస్కృత పాఠశాల స్థాపన

హుస్నాబాద్, జూలై 22

ఈ నెల 18 వ తేదీన గ్రామ పంచాయతీ ఆధ్వర్యాన సంస్కృత పాఠశాల స్థాపించబడింది. దీనికి శ్రీ బి. లక్ష్మీకాంతారావుగారు ప్రారంభోత్సవము జరిపిరి. పాఠశాలలో ప్రస్తుతము 22 మంది విద్యనభ్యసించుచున్నారు.

సంస్కృత పండితులైన శ్రీ శేషం పరహరిస్వామిగారు ఉపాధ్యాయులుగా నియమింపబడినారు, ఈ పాఠశాలలో విద్య. కుల తమ వర్గ విభేదములు లేకుండా చెప్పబడును.

పాఠశాలల నిమిత్తం రేడియో కార్యక్రమాలు

విద్యా మంత్రి ప్రసంగం

ఈమధ్యేడాది ప్రాథమిక పాఠశాలలకు ఆకాశవాణి హైదరాబాద్, విజయవాడ కేంద్రాల నుంచి ప్రసారమయ్యే రేడియో ప్రసంగాలకు ప్రారంభోత్సవం చేయటానికి నా కెంతో సంతోషంగా ఉంది. పాఠశాలలంటే కేవలం ఉపాధ్యాయుడు విద్యార్థికి పాఠంచెప్పే స్థలమేకాదు. పాఠశాల వాతావరణం మరిద్దరికి ఆనందంకలిగించేదిగానూ ఉండాలి; ఉత్సాహం కలిగించేదిగానూ ఉండాలి. ప్రతివానిలో ఉత్సాహాన్ని, కుతూహలాన్నీ కలిగిస్తూ, మళ్ళీ అందరినీ ఏకంచేసి సంఘీభావాన్ని అలవరచాలి. ఉపాధ్యాయుల బోధనే ముఖ్యం. కాని అందుకు కొన్ని ఇతరం సదుపాయాలుకూడా సహాయపడగలవు ఆటలు, పాటలు, చర్చలు, ప్రసంగాలు నాటకాలు, స్కూలు పత్రిక, సంఘసేవ, తదితర కార్యక్రమాలన్నీకూడా నిజానికి ఒకవిధంగా విద్యా సాధనాలే. విద్యకు భాషతో పాటు యీ కార్యక్రమాలన్నీ కూడా సాధనాలే, ఒకరినొకరు అర్థం చేసుకొనటం, ఏదో మందికలిసి పని చేయగలగటం, శక్తి సామర్థ్యాలను ఉపాధ్యాయులు నాయకత్వాన పెంపొందించుకొనటం, స్వాతంత్ర్య రంగంలో సేవ చేయటం వీటన్నిటి ద్వారా కేవలం కాలక్షేపమే గాకు జరిగేది, విద్యార్థి మనస్తత్వమే వికాసవంతమై పరిణతి మార్పు చెందుతుంది. శరీరానికి, మనస్సుకు పాఠశాల గదిలోని బోధనతో పాటు, గదిబయట జరిగే కార్యక్రమాలన్నీ కూడా సరియైన శిక్షణనూ సాధిస్తూ ప్రవర్తనను అలవరుస్తాయి. వీటిలో రేడియో ప్రసంగాలు కూడా ముఖ్యమైనవి. విద్యారంగంలో రేడియోకు విశిష్టస్థానమున్నది. రేడియో ప్రసంగం వింటుంటే ఎదురుగాకూర్చుని మాట్లాడుతున్నట్లు ఉంటుంది. సంతోషంగా ఉంటుంది కూడా. వివిధ విషయాలను గురించి వినవచ్చును. ఎప్పుడూ ఏ ఒక్కరో కాక, పలువురు ప్రసంగిస్తారు, విసుగుదల ఉండదు. ఎప్పటికప్పుడు కొత్తదనం ఉంటుంది. ఒకే సమయంలో వేలాది విద్యార్థులు వివిధ ప్రాంతాలలో వినగలుగుతారు. పలువురు ప్రసంగాలు విని, విద్యార్థి ఆ యా విషయాలను గురించి స్వయంగా ఆలోచించి, తర్కించుకోగలుగుతారు. ప్రసంగపు విషయాలను గురించి ఇంకా ఎక్కువగా తెలుసుకొనటానికి ప్రయత్నిస్తాడు. విద్యార్థుల్లో కుతూహలాన్ని ప్రేరేపించేవిగా ఉండాలి, ఈ ప్రసంగాలు - సులభశైలిలో, విషయ వివరణలతో ఉండాలి. వినిగించేవిగా ఉండకూడదు. ప్రసంగం చేసే వారు వినేవాని మనస్సును చక్కుక్కుమనిపించి, తళుక్కున మెరిసేటట్టుచేయాలి జ్ఞానమనేది విద్యార్థిలో తీరని దాహంగా రేకెత్తించగలగాలి. ప్రధానోపాధ్యాయులు, సహోపాధ్యాయులూ కలిసి విషయాలను గురించి నిర్ణయించాలి. విషయాలను ఏ విధంగా వివరించవలసిందీ, ఎవరు ప్రసంగం చేయవలసిందీ ఆలోచించాలి.

ప్రసంగాలు సులభంగా ఉండటమేకాక, విషయం దృష్ట్యా పటిమ గలిగి వుండాలి. జిజ్ఞాసను ఉత్సాహపూర్వకంగా రేకెత్తించ గలిగేనేర్పు, పదునుసత్తా ప్రసంగంలో ఉండాలి. వినేబాల బాలికలు, వెయ్యేది ముఖ్యమైన విషయాలగురించి కాబట్టి శిల్పగ్ర



ప్రెసిడెంట్
ఫౌంటెన్ కలాలు
వివిధ నమూనాలలోను
రంగులలోను దొరుకును 51

వేలం అమ్మకం

ఉస్మాన్‌గంజ్‌లో సేథ్ రామకిషన్ బిల్డింగు వెనుకనున్న 2 చిన్న ఇండ్లు (నెం. 5-3-681 నుంచి 685 వరకు) 1958 జూలై 27 ఆదివారం నాడు ఉదయం 10 గంటలకు వేలంవేయబడును.

కమర్ అండ్ కో
కమిషన్ ఏజంట్స్, శంకర్ బాగ్
(B N P)

రేపు మ్యాటినీతో ప్రారంభం!
వినోద ప్రొడక్షన్స్‌వారి
మహాదేవి
సావిత్రి, ఎమ్.ఎన్. రాజు, ఎమ్. జి. రామచంద్రన్
విజయలక్ష్మి—అమీర్‌పేట
(Cima) — పూర్ణా రిలీజ్ —

పండిత డి.గోపాలాచార్యులవారి
అరుణా
గర్భాశయ టానిక్
Diamond 1898 1958 Jubilee
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్,
మదరాసు-17.

మీ గృహాలకుగాని, ఆఫీసులకుగాని బహుశ్రేష్ఠమైన
ఉక్కు ఫర్నిచరు
ఆల్విన్
కొత్త కొత్త డిజైన్లలో మీకు నచ్చిన
టేబుల్సు, కుర్చీలు మొదలైనవి సరసమైన
ధరలకు దొరుకును
పూర్తి వివరాలకు:
హైద్రాబాద్ ఆల్విన్ మెటల్ వర్క్స్
లిమిటెడ్
సనత్‌నగర్, హైదరాబాద్-16.

పాక్ సైనికులచే సరిహద్దు అతిక్రమణ

కరీంగంజ్, జూలై 23

తూర్పు పాకిస్తాన్ - భారత దేశపు సరిహద్దును దాటి పాకిస్తాన్ సైనికులు భారత భూభాగంలో సంచరించినట్టు ఇక్కడకు చేరిన సమాచారం వల్ల తెలుస్తున్నది.

ఇక్కడకు 40 మైళ్ళ దూరంలో పథారియా సరిహద్దు పొడుగునా పాక్ సైనికులు భారత భూ భాగంలో అక్రమంగా ప్రవేశించారు. భారత భూభాగంలోని డిబ్బోరి వద్ద ఒక కొండపై కందకాలు త్రవ్వినట్టు కూడా తెలుస్తున్నది.

పాక్-భారత సరిహద్దుకు సమీపంగా పాక్ భూభాగంలో, సైనికుల రాకపోకలకు, ఆహార పదార్థాల సరఫరాకు అనుకూలంగా అత్రిగాం జాకిగంజ్ రోడ్డును పాక్ సైనికులు త్వరిత గతిని మరమ్మతు చేస్తున్నట్టు అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది. తూర్పు పాకిస్తాన్ ప్రధాన సైనిక స్థావరం కోమిల్లా నుంచి అస్సాం సరిహద్దులో ఉన్న సిల్హెట్‌కు సైనికుల చేరవేత జరుగుతున్నట్టు కూడా వార్తల వల్ల తెలుస్తున్నది.

లాటూ సరిహద్దు వద్ద వాతావరణం క్లిష్టంగా ఉన్నది. సరిహద్దు వద్ద వ్యవసాయదారుల ధాన్యం రవాణాకు మాత్రం పాక్ సైనికులు అవరోధం కలగించలేదు. వార్తాకిటిల్లా పథార్ సరిహద్దు వద్ద సాయుధ పాక్ సైనికులు భారత భూభాగంలో ప్రవేశించి అక్రమంగా అసంఖ్యాకంగా బొంగులను ఎత్తుకొని వెళ్ళారని తెలుస్తున్నది.

ఆస్బెస్టాస్ వర్కర్ల యూనియన్

హైదరాబాద్, జూలై 23

హైదరాబాద్ ఆస్బెస్టాస్ వర్కర్ల యూనియన్ సర్వసభ్య సమావేశం నిన్న సనత్‌నగర్‌లో జరిగింది. ఐ. ఎన్. టి. యు. సి హైదరాబాద్ శాఖ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ ఎస్. ఎమ్. రామస్వామి అధ్యక్షత వహించారు. ఎన్నికలు జరపడం విషయమై సభలో విచారణ జరిగింది.

అల్విన్ మెటల్ వర్కర్ల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. అర్జునసింగ్ రిటర్నింగ్ ఆఫీసరుగా అందరు ఎన్నికలు జరుపుతారు.

నేటి వార్తలు

శనివారం, జూలై 26, 1958

హైదరాబాద్

405.4 మీటర్లు (740 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్ 7-00 తెలుగున వార్తలు 7-15 వి. ఎస్. అనంతరావు: వీణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 కర్ణాటక సంగీతపాఠము 8-45 సుగమ్ సంగీత్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ 1-00 వనితావాణి 1-30 చిత్రసీమ 1-50 తెలుగున వార్తలు 2-00 శాస్త్రీయ సంగీత్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 సుగమ్ సంగీత్ 2-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 4-00 బాలానందం 4-30 ప్రసార సమాప్తి. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామసీమ 7-30 ఆరోగ్యము, రేడియో ధార్మికశక్తి 7-40 విరామ సంగీతము 7-45 దక్కన్‌కి బర్సాత్ ప్రసంగము (ఉర్దూ) 8-00 ఆంధ్రప్రదేశ్‌పు అభివృద్ధి పథకాలకు (చర్చ) 8-15 స్తోత్రశ్రయి: 8-30 రేడియో వార్తావాహిని 8-40 వాద్యబృందము 8-45 ఎన్. సి. సత్యనారాయణ గీతావళి 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార తరంగిణి 6-40 భక్తిరంజని కృష్ణలీలా తరంగాలు 7-00 తెలుగున వార్తలు 7-15 ఎ. కృష్ణయ్య: నాదస్వరం 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 వనితావాణి 1-30 విరామ సంగీతము 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2-00 కొమ్మరిల్లు 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఆరోగ్యము, రేడియో ధార్మికశక్తి 7-40 విరామ వాద్యసంగీతము 7-50 రేడియో వార్తాదర్శిని 8-00 ఆంధ్రప్రదేశ్‌పు అభివృద్ధి ప్రణాళికలు: చర్చ 8-15 నాటక (హిందీ) 8-30 రేడియో వార్తా వాహిని 8-40 సుగమ సంగీతము 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 హాస్యవల్లరి 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

చైనాతో దౌత్య సంబంధాలు

కంబోడియా అంగీకారం

ఫామ్‌డెన్, జూలై 24

కమ్యూనిస్టు చైనాతో దౌత్య సంబంధాలు నెలకొల్పుకోవటానికి కంబోడియా ప్రభుత్వం అంగీకరించినట్టు నేడు ఇక్కడ ఉభయ దేశాలవారు జారీచేసిన ఒక సంయుక్త ప్రకటనలో వెల్లడించబడినది.

రాయబారుల స్థాయిలో ఉభయ దేశాల మధ్య సంబంధాలు నెలకొల్పబడతాయని ఆ ప్రకటనలో వివరించబడినది.

వెనుకబడిన తరగతులకు విద్యార్థి వేతనాలు

కేంద్ర విద్యాశాఖకు శ్రీ విశ్వనాథరావు విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 23

వెనుకబడిన తరగతుల వారు విద్యార్థి వేతనాలకు (స్కాలర్‌షిప్పులు) దరఖాస్తులు పెట్టవలసిన తేదీని జూలై ఆఖరు తేదీనుంచి ఆగస్టు ఆఖరు తేదీవరకూ పొడిగించాలని ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘం కార్యదర్శి శ్రీ అన్నం విశ్వనాథరావు గారు కేంద్ర విద్యాశాఖ వెనుకబడిన తరగతుల స్కాలర్‌షిప్ బోర్డుకు ఈ రోజున విజ్ఞప్తి చేశారు. స్కాలర్‌షిప్ ఫారాలు ఇంకా చేరక పోవడం వల్ల వారి విజ్ఞప్తి చేశారు.

విద్యార్థి వేతనాలవల్ల వెనుకబడిన తరగతుల వారు లాభపడేటట్లు చేయడానికి సర్వ ప్రయత్నాలూ జరుగుతున్నవనీ, స్కాలర్‌షిప్ బోర్డు తేదీనిపొడిగిస్తుందని శ్రీ విశ్వనాథరావు గారు వెనుకబడినతరగతుల విద్యార్థులకు హామీ యిచ్చారు.

హనుమంతరావ్ కమిటీ నివేదిక పూర్తిగా అమలుచేయాలని శ్రీ గోవిందాచారి

హైదరాబాద్, జూలై 23

హనుమంతరావు కమిటీ నివేదికను పూర్తిగా అమలుచేసి వర్కర్ల భయాన్ని తొలగించాలని విద్యుచ్ఛక్తి శాఖ వర్కర్ల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. గోవిందాచారిగారు ఈ రోజున రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కరువుభత్యాన్ని కాంట్రాక్టు కింగా రు. 12 లు పెన్షనింగ్ వర్కర్లు కోరుతున్న కోర్కెను ఇతర ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న వర్కర్లకు గూడా వర్తింపజేయాలని శ్రీ

(మిగతా 4వ పేజీలో)

శుక్రవారం, 1-8-58 న విడుదల

ఇప్పుడు బొంబాయి, ఢిల్లీ నగరాల ప్రేక్షకులను ఆనంద పరవశులను చేస్తున్న సంగీతమయ హాస్యరస చిత్రం...

ఈగల్ ఫిల్మ్స్ వారి

అజీ బస్ శుక్రియా

నటీనటులు: గీతాబాలి, సురేష్, కమల్ మెహరా, పద్మిని, గులాబ్, రణధీర్, శుభాషోచే, మీనూముంతాజ్, అన్వర్ మారుతి, ఆగా, జానీవాకర్

దర్శకత్వం: మహమద్ హుస్సేన్ సంగీతం: రోషన్

రాయల్ కృష్ణ ??? షిష్‌మహల్
హైదరాబాద్ హైదరాబాద్ సికిందరాబాద్ అమీర్‌పేట
Trupix — మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్ —

నేడే చూడండి! నేడే చూడండి!!

నవరస భరితమైన అపూర్వ సాంఘిక చిత్రమని ప్రేక్షకుల ప్రశంసల నందుకుంటున్న చిత్రం...

మల్లిక

(నాట్య సుందరి)

(తమిళం)

నటీనటులు: జెమినీగణేశన్, పద్మిని, తంగవేలు, బాలయ్య

చిత్ర టాకీస్ సికింద్రాబాద్

ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30

—నవయుగ రిలీజ్—

(Trupix)

దిగ్విజయమైన 4 వ సంయుక్తవారం

ఆబాల గోపాలాన్ని ఆనంద పరవశులను చేస్తున్న అద్భుతమైన చిత్రం



సాగర్ హైదరాబాద్ — అలంకార్ సికిందరాబాద్

ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30

(CIMA)

తిరువూరు తాలూకా ఆయుర్వేద వైద్యుల సమావేశం

గంపగూడెం, జూలై 21

తిరువూరు తాలూకా ఆయుర్వేద వైద్య మండలి తృతీయ వార్షిక మహాసభ గంపగూడెం హైస్కూలు ఆవరణలో ఈ నెల 19-20 తేదీలలో జరిగింది. సభకు శ్రీ మల్లెల శోభనాచలచక్రవర్తి అధ్యక్షత వహించారు. సభా ప్రారంభం ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహా మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ కవిరాజ మోహన్ జరిపారు. ఆయుర్వేద వైద్యుల రిజిస్ట్రేషనుకు సంబంధించిన విషయములు వివరిస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని ఆయుర్వేద వైద్యులందరికి ఒకే సమయములో రిజిస్ట్రేషన్ జరుగుతుందని, ఒకటి రెండు మాసములలోనే ఈ కార్యక్రమము ప్రారంభం కాగలదని, తెలంగాణాలో ప్రారంభించిన రిజిస్ట్రేషను శాఖలో ఆంధ్ర జిల్లాల వారు వాల్గొనవలదని చెప్పారు.

సభాధ్యక్షులు ఉపన్యసిస్తూ ఆయుర్వేద మండలి పురోభివృద్ధిని గురించి యువతల కొందరు వ్యక్తుల వల్ల వచ్చిన పోటీ సంఘాల దుష్ప్రచారమును వివరిస్తూ, ఎట్టి భావభేదములు లేకుండా మన మాతృ సంస్థయైన మహా మండలి ననుసరించి వైద్యులందరూ క్రమశిక్షణతో ఆయుర్వేదాభివృద్ధికి తోడ్పాటులభింపచేయాలని చెప్పారు.

సభా ప్రారంభమునకు ముందుపండితులు శ్రీ నరశింహాచార్యులు, స్వామి విద్యానంద సరస్వతీజీ, శ్రీ శ్రీ రంగాచార్యులు మొదలైన వారు వేదాశిస్సులు పలికారు. జండా మహోత్సవము శ్రీ శిరిపురపు శేషుమాధవరావుగారు జరిపారు. ఔషధ ప్రదర్శనం శ్రీ అవసిగడ్డ నాగభూషణంగారు ప్రారంభించారు. తాలూకా మండలి కార్యదర్శి షేక్ బాబుసాహెబ్ తాలూకా మండలినివేదికను సమర్పించారు. పసుపులేటి పురుషోత్తంగారు సభా నిర్వహణ చేశారు. శ్రీ శ్రీ రంగాచార్యులుగారు ప్రాంతీయ వైద్య పరిస్థితులు వివరించారు.

అందోలు తాలూకా బాలభటోత్సవం

జోగిపేట, జూలై 22

మెదక్ జిల్లా విద్యాశాఖాధికారిగారగు శ్రీ శ్యామసుందర్ రామకృష్ణయ్యగారి ప్రోత్సాహము వలన అందోలు తాలూకా తహసీల్ గారగు శ్రీ రాజద్దీన్ గారి అధ్యక్షతన బాలభటోత్సవాన్ని ఏర్పాటు చేయుటకు ఒక కమిటీ ఏర్పాటు చేయబడెను. ఈ కమిటీ స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగారు శ్రీ సర్ ఫరాజ్ సేన్ ఖాన్ ప్రధాన కార్యదర్శిగా నియమింపబడిరి.

ఈ నెల 16వ తేదీన జోగిపేట ప్రభుత్వోన్నత పాఠశాల మైదానములో ఉత్సవం జరిగినది. మెదక్ జిల్లా కలెక్టరు శ్రీ ఎన్. కె. సేథ్ జండావందనము కావించిరి. అందోలు తాలూకాలోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన సుమారు 200 మంది బాలభటులు విన్యాసములు జరిగెను. బాలభటులు ప్రదర్శించిన వివిధమైన ఆటలు, ప్రదర్శనములు చూచి కలెక్టరుగారు ఎంతో ఆనందించిరి. ఆయన బాలభటోద్యమ ప్రాముఖ్యతను గురించి, బాలభటుల ధర్మముల గురించి, తెలుగులో ఉపన్యసించిరి. ఈ ఉత్సవమును తిలకించుటకు మెదకు జిల్లాలోని స్కౌట్ మాస్టర్లు, అభిమానులు విచ్చేసిరి.

ఈ ఉత్సవమును జయప్రదముగా నొనరించుటకు అందోలు తాలూకా డిప్యూటీ ఇన్‌స్పెక్టరు గారగు శ్రీ కె. నారాయణగారు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులగారగు శ్రీ సర్ ఫరాజ్ సేన్ ఖాన్‌గారు, తహసీల్దారుగారు, స్థానిక ప్రముఖులు పాటుపడిరి. కమిటీ కార్యదర్శిగారి కృతజ్ఞతాభివందనములతో ఉత్సవము సమాప్తము గావింపబడెను.

మంథెనలో మశూచికి 15 మంది బలి

మంథెన, జూలై 22

మంథెన ఎరుకలగూడెంలో మశూచి వ్యాధి సోకి సుమారు 15 మంది మరణించినారు. సుమారు 60 కుటుంబాలు మశూచి వ్యాధికి గురి అయినవి. వార్త అందిన తక్షణం తాలూకా కాంగ్రెసు కమిటి అధ్యక్షులు శ్రీ మూల నరసింహారెడ్డిగారు, తాలూకా వెనుకబడిన జాతుల సంఘం అధ్యక్షులు శ్రీ డి. రంగారావు గారులు ఎరుకలగూడెం వెళ్లి మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు.

ఈ వ్యాధి మంథెన, మంథెన చుట్టుప్రక్కల గ్రామాలలో వ్యాపించి అనేకులు మరణించినవి. తక్షణం చర్యతీసుకోవలసినదిగా స్థానిక మెడికల్ ఆఫీసరు, యునిసిపల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారలను కోరనైనది.

వారలు వెంటనే హెల్త్ ఇన్‌స్పెక్టర్ మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గారలు ఎరుకలగూడెం వెళ్ళి వ్యాధి సోకిన వారలకు తగిన చికిత్స చేయుచు గ్రామంలో వ్యాధి వ్యాపించకుండా తగిన కట్టుబాట్లు చురుకుగా చేస్తున్నారు.

పరీక్షలకు హాజరు కాకుండా బహిష్కరణ

పదముగ్గురు విద్యార్థుల పరీక్ష ఫలితాలు రద్దు

హైదరాబాద్, జూలై 23

ప్రభుత్వ పరీక్షల కమిషనర్ ఈ దిగువ ప్రకటన చేశారు:

1958 మార్చి ఏప్రియల్‌లో జరిగిన హెచ్. యస్. సి పరీక్షకు హాజరైన విద్యార్థులలో పరీక్షా ఫలితాలు లోగడ నిలుపు చేయబడిన దిగువ విద్యార్థుల ఫలితాలు రద్దుచేయబడినవి. దుర్నీతి చర్యలకు ఒడిగట్టినందున వారి ఫలితాలు యీ విధంగా రద్దుచేయట జరిగినది. 1958 అక్టోబరులో జరిగే హెచ్. యస్. సి. పరీక్షకు హాజరగుటకు వీలులేకుండా వారు డిబార్ చేయబడినారు. విద్యార్థుల పేర్లు యాల్ నెంబర్లు ఈ దిగువ ఇవ్వబడినవి

8047 ఆర్. లక్ష్మీనరసింగరావు, 8048 డి. జాన్ వెస్లీ, 8450 బలవంత్ సింగ్, 8451 మీర్ ఘూజత్ అలి, 8452 సైయద్ గులాం అహ్మద్, 18036 మహమ్మద్ ఖ్ముద్దీన్ ఖాన్.

జనగామ ఆంధ్ర భాషా వర్ధని ఉన్నత పాఠశాల, సూర్యాపేట ప్రభుత్వోన్నత పాఠశాలలకు చెందిన దిగువ విద్యార్థుల ఫలితాలు కూడా రద్దుచేయబడినవి, వారు 1958 అక్టోబరు, 1959 మార్చి, అక్టోబరులలో జరిగే హెచ్. యస్. సి. పరీక్షలకు హాజరు కాకుండా డిబార్ చేయబడినారు. పాఠశాలలో విద్యాభ్యాస సమయంలో దుష్ప్రవర్తన కలిగియున్నందుననూ, క్రమ శిక్షణ రహిత చర్యలలో పాల్గొన్నందుననూ యీ విధంగా చేయబడింది.

ఆంధ్ర భాషావర్ధనీ ఉన్నత పాఠశాల జనగామ. విద్యార్థుల వివరాలు: 1968 వి. జనార్దన రెడ్డి, 1970 యస్. శ్రీనివాసరెడ్డి, 1996 వి. విద్యాసాగర్ రెడ్డి.

ప్రభుత్వోన్నత పాఠశాల, సూర్యాపేట విద్యార్థుల వివరాలు: 4601 సి. హెచ్. కృష్ణారెడ్డి, 4639 వి. సోమిరెడ్డి 4647 యం. మత్తయ్య, 4749 కె. కృష్ణా.

సూర్యాపేట ప్రభుత్వోన్నత పాఠశాలకు చెందిన యస్. జానకి రాములు అనే విద్యార్థి ఫలితం కూడా పై కారణాలవల్లనే లోగడ నిలుపుచేయబడినది. కాని అతని పై ఆరోపణలు ఋజువు కానందున ఫలితం ప్రకటించడమైనది. ఆ విద్యార్థి పరీక్షలో ఉత్తీర్ణుడు కాలేదు.

భద్రాచలానికి శుద్ధమైన మంచినీటి సరఫరా

త్వరలో పథకం అమలు

హైదరాబాద్, జూలై 23

యాత్రా కేంద్రమైన భద్రాచలానికి శుద్ధమైన మంచి నీరు సప్లయి చేసే పథకం త్వరలో చేపట్టబడుతుందని తెలుస్తున్నది. ప్రారంభ పరిశీలనలు పూర్తి అయ్యి, 1959 మార్చినాటికి పనిపూర్తి అవుతుంది. 75 వేలగాలన్లు పట్టే ట్యాంకును నిర్మించడానికి స్థలం ఎంచుకోబడింది. గోదావరి నుంచి పంపింగ్ లైను సుమారు 2 మైళ్ళు. పంపకంలైన్లు సుమారు 4 మైళ్ళు. మొదట 50 ఇళ్ళలో నీళ్లాలు పెట్టుతారు, విభులలో 40 నీళ్లాలు పెట్టుతారు.

మంత్రుల పర్యటనలు

హైదరాబాద్, జూలై 23

ప్లానింగ్, అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ వి. బి. రాజుగారు జూలై 26 వ తేదిన కారులో కొత్తగూడెమునకు బయలుదేరి వెళ్ళుతారు. జూలై 27 వ తేదిన వారు హైదరాబాదుకు తిరిగి వస్తారు.

ఆర్థికశాఖ మంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డిగారు జూలై 24 వ తేదిన విజయవాడకు బైలుదేరి వెళ్ళి మంగళగిరి నరసరావుపేట మొదలైన ప్రాంతాలలో పర్యటించి జూలై 28 వ తేదిన రాజధానికి తిరిగి వస్తారు.

గ్రామనాయకుల శిక్షణ శిబిరం

హైదరాబాద్, జూలై 23

అరుంగల్ మొదటి స్థాయి బ్లాకులోని పంచాయతీ కార్యాలయంలో ప్రారంభమైన గ్రామనాయకుల శిక్షణ శిబిరం జూలై 4 వ తేది నుంచి 26 వ తేది వరకు జరుపబడుతుంది.

నాదెండ్లపంచాయతి సమితి

శ్రీ కె. బి. లాల్‌చే ప్రారంభోత్సవం

హైదరాబాద్, జూలై 23

గుంటూరు జిల్లా నర్సరావుపేట నాదెండ్ల పంచాయితీ సమితికి డిప్యూటీ డెవలప్‌మెంట్ కమిషనర్ శ్రీ కె.బి. లాల్ జూలై 1వ తేదిన ప్రారంభోత్సవం చేశారు. సమితి అధ్యక్షుణ్ణి ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు ఆయన ప్రారంభోపన్యాసంలో సమితి సభ్యులను అభినందించారు. ఈ 20 పంచాయితీ సమితులు తమ నిర్వహణ విషయాలు స్వయోగాత్మకంగా చాలా శ్రద్ధగా పరిశీలించబడగలదనీ, వీటి విజయము పైనే ముప్పుందు ఇట్టి సంస్థల నిర్మాణ వ్యవహారాలు ఆధారపడి వుండగలవనీ ఆయన పేర్కొన్నారు.

నాదెండ్ల పంచాయతీ సమితి రాష్ట్రమంతటిలో ఆదర్శవంతంగా పనిచేయుటకు ఇక్కడంగా పనులు నిర్వహించుటకు తోడ్పడవలసిందని సమితి అధ్యక్షులు శ్రీ కాసు వెంగళ రెడ్డిగారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం రామరాజ్య స్థాపనకు కృషి చేస్తున్నదనీ, స్వతంత్ర భారత దేశంలో ముప్పుందు చంద్రగుప్త, అశోక, అక్బర్ చక్రవర్తులనాటి వైభవోన్నతి తిరిగి పరిఢవిల్లినున్నదనీ జిల్లా కలెక్టరు తమ ప్రసంగంలో పేర్కొన్నారు. నేటి ప్రభుత్వోద్యోగి ప్రజాసేవకుడనీ, ప్రజలకు సేవచేయుటకై ఉత్సాహంతో ముందుకు వస్తాడనీ కూడా ఆయన అన్నారు. సమితి కార్యక్రమాలు విజయవంతంగా, నిర్విఘ్నంగా కొనసాగాలని ఆయన ఆకాంక్ష వెలిబుచ్చారు.

స్థానిక శాసన సభ్యుడు శ్రీ బి. శివయ్యగారు ప్రసంగిస్తూ, పరిపాలనా వికేంద్రీకరణ సూత్రమును వివరించి, సమితి సభ్యులు, అధ్యక్షుడు ప్రజల ఆశించినంత ఎక్కువగా తమ విధులు నిర్వహిస్తారనే విశ్వాసం వ్యక్తం చేశారు.

ముఖ్య మంత్రి, ప్లానింగ్ మంత్రి, స్థానిక పరిపాలన శాఖ మంత్రి, కేంద్ర ప్లానింగ్ మంత్రి, ప్రధాన కార్యదర్శి పంపిన సందేశాలను బ్లాక్ అభివృద్ధి ఆఫీసర్ శ్రీ ఆర్. నరసింహారెడ్డిగారు చదివి వినిపించారు.

ఈ సందర్భంలో అడిషనల్ జిల్లా పంచాయతీ ఆఫీసరు, సమితి ఉపాధ్యక్షుడు కూడా ప్రసంగించారు.

సభానంతరం సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారుగారు ఒక సహకార సంఘానికి ప్రారంభోత్సవం చేశారు రాత్రికి సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించబడినవి.

ధరవరలు

కోత్తూరు సీతయ్య గుప్త దుకాణం

హైదరాబాద్
ఉస్మాన్‌గంజ్ ఫోన్: 4255
24-7-1958 గురువారం

బంగారు తీగలు	72-0-0	72-12-0
నన్నారియ్యంకాయ	67-8-0	78-8-0
దొడ్డు బి॥	57-0-0	58-0-0
బి॥ అక్కుళ్లు	60-0-0	62-8-0
19 వ నెంబరు	56-4-0	62-0-0
గొట్టె బియ్యము	52-0-0	58-0-0
24 నెంబరు బి॥	70-0-0	72-0-0
కుసుమ బి॥	62-0-0	63-0-0
ఢిల్లీలోగాలు బి॥	64-0-0	—
కె, 13 బియ్యము	68-0-0	—
లోన్నాలు-తెల్లవి	41-8-0	42-8-0
,, చట్టీ	42-0-0	—
,, పచ్చ	89-8-0	---
పసుపు	59-0-0	60-0-0
కందులు	59-0-0	61-0-0
ఎర్రకందులు చి॥	55-8-0	57-0-0
పెసలు	68-0-0	70-0-0
మినుములు	55-6-0	57-12-0
శనగలు	49-4-0	50-0-0
ఉలవలు	45-4-0	45-9-0
బెల్లం	45-0-0	55-0-0
ఎస్. కె. కె.	65-0-0	67-0-0
మిర్చి	164-0-0	187-0-0
చింతపండు	45-0-0	55-0-0
ఉల్లిగడ్డ	14-0-0	18-0-0
గోధుమలు	72-0-0	79-0-0
కుసుమలు	45-0-0	47-0-0
నువ్వులు	100-0-0	110-0-0
ఇలాతిపలుకు చి॥	61-0-0	69-0-0
ఇలాతిపలుకు పె॥	92-8-0	98-0-0
ఆముదాలు	68-8-0	—
పత్తిగింజలు	84-8-0	85-0-0
నూనె 18 సేర్లు	17-4-0	—
కందిపప్పు పె॥	77-0-0	85-0-0
కందిపప్పు చి॥	75-0-0	80-0-0
మినప పప్పు	74-0-0	76-0-0
పెసర పప్పు	88-0-0	95-0-0
శనగ పప్పు	60-0-0	68-0-0
సిరశనగపప్పు	72-0-0	82-0-0
లంక పప్పు	68-8-0	—
ధనియాలు	60-0-0	68-0-0
యిలాతికాయ	62-0-0	68-0-0
వాము	8-0-0	8-4-0
శెరబత్‌లు	70-0-0	72-0-0
మెంతులు	7-4-0	7-8-0
యెల్లిగడ్డ	10-8-0	11-8-0
యిప్ప పలుకు	62-0-0	68-0-0

హనుమంతరావు కమిటి నివేదిక

(శవ శేజీ తరువాయి)

గోవిందదారిగారు అన్నారు,

భాషా రాష్ట్రాలు యేర్పడిన తరువాత మైసూర్ ప్రభుత్వం వర్కర్ల పరిస్థితి అభివృద్ధి చేసిందని, మద్రాసు కేరళవంటి రాష్ట్రాలు వర్కర్ల పరిస్థితి చక్కబరచడానికి చర్యలు తీసుకొన్నవనీ ఆయన చెబుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రమే విచిత్రమైన వైఖరిని అవలంబిస్తున్నందుకు సంతాపం వెలిబుచ్చారు. అందరూ ఏకమై త్వరలో ప్రారంభించబడనున్న పోరాటాన్ని సాగించాలనీ, పోరాటం తప్ప మరో మార్గం లేదనీ శ్రీ గోవిందాచారి అన్నారు

కావలెను

ఒక కంటి అద్దాల కట్టర్, ఎడ్జర్ మరియు గ్లేజర్ పార్టు టైముగా గాని లేక పూర్తిగాగాని కావలెను. మంచి జీతం, షరతులు. మధ్యాహ్నం 4 నుంచి రాత్రి 9 గంటల మధ్య క్రింది వారితో సంప్రదించండి.

జనత ఆప్టీషియన్స్

నిజాంషాహి రోడ్, హైదరాబాద్.

తక్కువ ఖర్చుకు, మన్నికకు, అందానికి పెట్టింది పేరు

ఫోల్డింగ్స్

(సూపర్-స్టీల్) ఫర్నిచరు

గృహాలకు, హోటళ్లకు, క్లబ్బులకు, స్కూళ్లకు ఆదర్శమైనవి

అవి దిట్టమైనవి, ఆకర్షవంతమైనవి. చిరకాలం మన్నుతాయి.

మావద్ద ప్రదర్శింపబడుచున్నవి

మహమ్మద్ ఇబ్రహీమ్ అండ్ కో (ప.) లి.,

అబిడ్ రోడ్ ఫోన్: 4142 హైదరాబాద్

8వ సంయుక్త వారం!

ప్రతిభా వారి

దొంగలున్నారు జాగ్రత్త!

జగ్గయ్య, జి. వరలక్ష్మి, రాజనాల, గుమ్మడి, హేమలత, శివరావు

రీగల్-ఖైరతాబాద్ సెలక్ట్-బాలానగర్

ఆటల సమయాలు: 6-00, 9-30

రాజరాజేశ్వరి — వరంగల్

(Cima) — పూర్ణారిలీజ్ —

విజయవంతమైన శవ సంయుక్త వారం!

జలరుహా వారి

రాజనందిని

అంజలీదేవి, జి. వరలక్ష్మి, గిరిజ, కృష్ణకుమారి, రాగిణి, ఎన్.టి. రామారావు, ఆర్. నాగేశ్వరరావు, రేలంగి, గుమ్మడి, రాజనాల

దీపక్ మహల్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్

ఆటల సమయాలు 2-15 5-45, 9-30 ఆటల సమయాలు 2-30, 6-00, 9-30

రామా (చౌదరి) వరంగల్

"రాజనందిని" పాటల రికార్డులు ఇప్పుడు లభిస్తున్నాయి

(Cima) — శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్ —

ఇండియాతో వస్తుమార్పిడి పద్ధతిపై వ్యాపారం

పాకిస్తాన్ ప్రభుత్వనిర్ణయం

కరాచీ, జూలై 23

జనసామాన్య ముక్కలకు బదులు అవసరమైన కొబ్బరి నూనె తెప్పించుకునే విషయంలో భారతదేశంతో వస్తుమార్పిడిపద్ధతిపై వ్యాపారాన్ని యేర్పాటు చేయాలని వాణిజ్యశాఖను ఆదేశించడానికి పాకిస్థాన్ ప్రభుత్వం తీర్మానించినట్లు నేడు ప్రకటన వెలువడింది.

నేటి ఉదయం కేంద్ర మంత్రివర్గ సభలో ఈ నిర్ణయం జరిగింది.

దేశీప్రతి ఎగుమతికి 100 కి 10 వంతులు పోతాన్నం ఇవ్వడానికి గూడా మంత్రివర్గం నిశ్చయించింది.

భారత దేశం పోటీచేస్తూ ఉండడం వల్ల పాకిస్తాన్ ప్రభుత్వం దేశీప్రతిపై ఎగుమతి పన్నును తగ్గించాలని ఎగుమతిదార్లు గగ్గోలుపెట్టుతున్నారు. పాకిస్తాన్ ప్రభుత్వం వారి ఎగుమతులను ప్రోత్సహించడానికి ఒక పథకాన్ని తయారు చేశారు. ఈ పథకం క్రింద దేశీప్రతి ఎగుమతిదార్లు తాము ఎగుమతిచేసే ప్రతి వల్లచేకూరే అదాయంలో 100కి 10 వంతులు యంత్రాలను దిగుమతి చేయడానికి వినియోగించ వచ్చు.

సైప్రస్ పరిస్థితి

1200 మంది గ్రీక్ జాతీయుల అరెస్టు

నికోసియా, జూలై 23

సైప్రస్‌లో రక్తపాతాన్ని ఆపటానికి తలపెట్టబడిన 'ప్రణాళికోద్యమం' ఇంకాసాగుతున్నదని, గత 24గంటలలోను 1200 మంది గ్రీక్ సైప్రియట్‌లు, 50 మంది టర్కిష్ సైప్రియట్‌లు అరెస్టు కాబడ్డారు. గవర్నర్ హాగ్‌ఫుట్ నేడు ప్రకటించాడు.

"సైప్రస్‌లో రక్తపాతాన్ని నిలిపి, నానాటికి రెచ్చిపోతున్న అంతర్యుద్ధాన్ని నిరోధించటానికి ఎంతో తీవ్రమైన కఠిన చర్యలు తీసుకోవటం అవసరం అని" పత్రికా విలేఖరుల గోష్ఠిలో అతడు అన్నాడు.

(రక్తపాతాన్ని అణచటానికి సైప్రస్‌లో గవర్నర్ హాగ్‌ఫుట్ అమలు పరిచిన కఠిన చర్యలకు సంబంధించిన వివరాలను ఆంధ్రజనత నిన్ననే ప్రకటించినది. సైప్రస్‌లో దౌర్జన్యవాదం తలయెత్తిన తర్వాత 1955 నుంచి ఇంతవరకు ఇటువంటి కఠినమైన చర్యలు గైకొనబడలేదు. ఇవి నిన్నటి నుంచే అమలులోకి వచ్చినవి.)

ఇది ఇలా ఉండగా గవర్నర్ హాగ్‌ఫుట్ నేడు 12 నెలల కిరం పుట్టిపటర్కిష్ రెప్రరిస్ట్ సంస్థను ఒక దానిని రద్దుచేశాడు.

ఇయోకా సంస్థ 1955 సెప్టెంబర్ 1వ తేదీనుంచే రద్దు చేయబడినది.

గవర్నర్ మాట్లాడిన కొద్దిసేపట్లో తిరిగి మళ్ళీ అల్లర్లు చెలరేగి నలుగురు చంపబడ్డారు.

గత పన్నెండు రోజుల నుంచి జరుగుతున్న అల్లర్లలో గ్రీక్ సైప్రియట్లు యితేనేమి, టర్కిష్ సైప్రయట్లేనేమి ఇప్పటికి 51 వరకు చంపబడ్డారు. వారి సంఖ్య నేడు మరో నాలుగు ఎక్కువ పెరిగినది.

తూర్పుసైప్రస్‌లో ఒకటర్కి గ్రామానికి సమీపంగా ఒక చోట 12 సంవత్సరాల గ్రీక్ బాలుడు కత్తితో పొడిచి చంపబడ్డాడు. అతని ప్రక్కనే మరొక 70 సంవత్సరాల గ్రీక్ జాతీయుడు కూడా కత్తిపోట్లు తగిలి చచ్చి పడిఉన్నాడు హాస్పటల్‌లో ఇద్దరు టర్కిష్ సైప్రియట్లు చనిపోయారు. ముసుగు మనుష్యులెవరో వచ్చి ఒకడిని రివాల్వర్‌తో కాల్చి చంపివేశారు. రెండవ మనిషి ఒక గొర్రెలకాపరి పశ్చిమసైప్రస్‌లోని ఒక గ్రామంలో కత్తిపోట్లు తగిలి అతడు తీవ్రంగా గాయపడగా హాస్పటల్‌లో చేర్చబడిచనియాడు. ఈ లోగా బ్రిటిష్ భద్రతాదళాలచే అజ్ఞాత రాజకీయ నాయకుల కోసం దేశం అంతటా గాలింపు జరుగుతున్నది. 43 గంటలపాటు అన్ని రాకపోకలు నిలిపివేయాలన్న గవర్నరుఆజ్ఞ నిరాటంకంగా సాగి ప్రస్తుతం రెండవ రోజు గడుస్తున్నది.

విచారణ లేకుండానే అరెస్టులు సాగించటం గత యేడాది నిషేధించబడినప్పటికీ, తిరిగి అది మళ్ళీ నేటి నుంచి అమలులోకి వచ్చినది.

ఆహారధాన్యాల ధరలు

శ్రీ మొరార్జీ దేశాయి సూచనకు సంఘీ అంగీకారం

హైదరాబాద్, జూలై 23

ఆహార ధాన్యాల ధరలు పెరగకుండా అరికట్టవలసిన ఆవశ్యకతను గూర్చి యూనియన్ ఆర్థిక శాఖమంత్రి శ్రీ మొరార్జీదేశాయి, వెలిబుచ్చిన భావాలను ఆంధ్ర ప్రదేశ్ వాణిజ్య పారిశ్రామిక మహామండలి (ఫెడరేషన్) కార్యదర్శి శ్రీ కె. ఎస్. సంఘీ ఈ రోజున ఆమోదించారు.

ఈ ప్రయత్నంలో మహామండలి శ్రీ దేశాయికి పూర్తిగా తోడ్పడుతుందని శ్రీ సంఘీ చెబుతూ విత్తనాలు చల్లే సమయంలో ప్రభుత్వం అన్ని ప్రధాన ఆహారధాన్యాలకూ కనిష్ఠ ధరలను గరిష్ఠ ధరలను నిర్ణయించాలని సూచించారు. ఇలా చేసినట్లయితే కోతప్పుడు అను పండించే ధాన్యానికి ఎంత ధర వస్తుందో రైతులు తెలుసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. రాష్ట్రస్థాయిలో ధాన్యాల ధరల కమిటీ నొకదానిని యేర్పరచాలి, ఉత్పత్తి ఖర్చులను రవాణా ఖర్చులను లెక్కలోకి తీసుకొని ఈ కమిటీ ధరలు నిర్ణయించాలి అని శ్రీ సంఘీ అన్నారు.

ధరలను నిలకడగా ఉంచడానికి శ్రీ వి. టి. కృష్ణమాచారిగారు చేసిన సూచనకు ప్రభుత్వం తగిన ప్రాముఖ్యం ఇస్తుందని ఆయన ఆశించారు.

Printed and Published by Srimati Seeta Yudhvir at Vir Milap Press, Mukaram-Jahi Road, Hyderabad, Editor; K. S Subrahmanya m

రామన్స్వెల్ హోటిలులో ఇండియాకు స్వర్ణ పథకం

కార్డిఫ్, జూలై 24

ఆసియా క్రీడోత్సవాల ఛాంపియన్ మిల్లాసింగ్ (ఇండియా) ఈ రోజున క్వార్టర్ మైలు పోటీని గెలిచాడు.

భారత దేశానికి ఒక బంగారు పథకాన్ని గెలిచిన శ్రీ సింగ్ 46.6 సెకండులలో పరుగు పూర్తిచేసి కొత్త గేమ్స్ రికార్డు, కామన్వెల్తు రికార్డు స్థాపించాడు.

శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనే దేశాలు

(నవ శేజీ తరువాయి)

కామన్స్‌సభలో అన్నారు

రాజ్యాధిపతుల సమావేశంలో పాల్గొనటానికి రావలసినదిగా ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు కల్నల్ నాసర్‌ను ఆహ్వానిస్తారా అని ఒక లేబర్ సభ్యుడు ప్రశ్నించగా మాక్మిలన్ పై విధంగా అన్నారు.

జెనీవాలో శిఖరాగ్ర సమావేశం జరగాలని తొలుత క్రుశ్చేవ్ చేసిన ప్రతిపాదనలో అయిదు ప్రధాన రాజ్యాలు(బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్, ఇండియా, రష్యా) చేర్చబడినవని మాక్మిలన్ అన్నారు.

భద్రతామండలి ప్రత్యేక సమావేశంలో చర్చ జరగాలని తాము చేసిన ప్రతి సూచన మార్పులు చేయడానికి వీలైనదని ఆయన అన్నారు.

లండన్: భద్రతామండలి ఆధ్వర్యంలో శిఖరాగ్ర సమావేశం జరగాలన్న ప్రతిపాదనను అంగీకరించినందుకు విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు రష్యాను అభినందించారు. అయితే ఆసమావేశం వచ్చే సోమవారంనాడు జరగాలన్న సూచనమాత్రం "అసహజంగా" ఉన్నదని ఆయన అన్నాడు.

బాగ్దాద్ కూటమిరాజ్యాల ఆసన్న అనుకున్న, ప్రకారం వచ్చే సోమవారం నుంచి లండన్‌లో జరుగుతుందని ఆయన అన్నారు.

విలేఖరుల గోష్ఠిలో ప్రశ్నలకు సమాధానమిస్తున్న ఆ ప్రతినిధి "శిఖరాగ్ర" సమావేశంలో ఇండియాకు, అరబ్ దేశాలకు ప్రాతినిధ్యం కల్పించాలని క్రుశ్చేవ్ చేసిన సూచనపై పరిశీలన జరపవలసి ఉంటుందన్నారు.

ఈ సమావేశంలో ఇజ్రాయిల్‌కు ప్రాతినిధ్యం ఇవ్వాలన్న ప్రస్తావనఇంత వరకు రాలేదని ఆయన అన్నారు,

క్రుశ్చేవ్‌కు పశ్చిమ రాజ్యాల వారు తమ సమాధానం ఎప్పుడు పంపగలరో చెప్పలేనని ఆయన అన్నారు ఈరోజున మాత్రం పంపటం లేదని కూడా అన్నారు.

భూమిశిస్తు సంస్కరణలు

తెలంగాణాలోని వ్యవసాయదారులకు విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 24

హైదరాబాద్ ఫార్మర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ పులిజాల హనుమంతరావుగారు ఈ విధంగా విజ్ఞప్తి చేస్తున్నారు:

"ఆంధ్రప్రదేశ్‌లో భూమిశిస్తు విధానమును సంస్కరించుటకు, అనగా వివిధ ప్రాంతాలలో ఉన్న భూమిశిస్తు రేట్లలోనూ, నీటి పారుదల పన్నులలో నూతన పెద్ద తేడాలను తొలగించి, క్రమపద్ధతిని రూపొందించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు శ్రీ కె. యన్. అనంతరామన్ అధ్యక్షతన నలుగురు సభ్యులతో కూడినఒకకమిటీని ఏర్పాటు చేసినారు.

ఈ కమిటీవారు పర్యటనలు జరిపి, కొన్ని జిల్లాలలోని పరిస్థితులు, రైతుల కష్టనష్టములు పరిశీలించినారు, అన్ని ప్రాంతముల యొక్క రైతుల కష్టనష్టములు, సాగుకు పెరుగుచున్న ఖర్చులు మొదలగు విషయములు తెలుసుకొను ఉద్దేశ్యముతో రెవెన్యూ డిపార్టుమెంటువారు సమగ్రమైన ప్రశ్నావళి నొకటి సిద్ధపరచి ప్రకటించారు.

తెలంగాణాములోపటల తక్కువ పన్నులు ఎక్కువగా నున్నవి వీటివల్ల కలుగుచున్న లాభనష్టములు మనము ప్రభుత్వమునకు తెలియజేయవలసి ఉన్నది. కావున విద్యావంతులైన కర్షకులందరు ఈ ప్రశ్నావళికి తగిన ప్రత్యుత్తరములు ఇవ్వవలసియున్నది.

రెవెన్యూ బోర్డువారు అచ్చు వేయించిన భూమిశిస్తు సంస్కరణ సంఘము ప్రశ్నావళి ప్రతులు జిల్లా కలెక్టర్ల వద్ద లభించగలవు. ఈ ప్రశ్నావళికి తగు ప్రత్యుత్తరములు ఈ నెలాఖరు లోగా రెవెన్యూ బోర్డు కార్యదర్శిగారికి అందునట్లు పంపవలెను.

ఆడుగనిదే అమ్మ అయినా పెట్టదు అను సామెత కలదు. మన వ్యవసాయదారులకు తమ విషయమున తమకే శ్రద్ధ లేకపోవడం వలన పెక్కు నష్టములను పొందుచున్నారు. కావున శ్రద్ధతో ఈ పనికి పూనుకోవలసి యుండునని సూచించుచున్నాము.

వాతావరణం

హైదరాబాద్, జూలై 24

రాయలసీమ మినహా, ఆంధ్రప్రదేశ్‌లోని మిగతా ప్రాంతంలో అక్కడక్కడ జల్లులు పడినవి. బాపట్లలో 2 సెంటిమీటర్లు, ఖమ్మంలో 1 సెంటిమీటర్ వర్షం పడినది.

రేపు సాయంత్రంవరకు వాతావరణ సూచన:

ఉత్తరకోస్తా ఆంధ్రప్రదేశ్‌లోనూ, తెలంగాణాలోనూ వర్షంగాని, ఉరుములు మెరుపులతో కొద్దిపాటి జల్లులుగాని పడవచ్చు.

అంటనగరాలలో వాతావరణం చాలావరకు పొడిగా ఉంటుంది.

వ్యవసాయదారులకు వాతావరణ సూచన: తెలంగాణా జిల్లా లన్నింటిలోనూ, శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాలు, కృష్ణాజిల్లాలలో కొద్దిపాటి వర్షంగాని, జల్లులుగాని పడవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లోని మిగిలిన జిల్లాలలో వాతావరణం దాదాపు పొడిగానే ఉంటుంది

గత 24 గంటలలో ఉష్ణోగ్రత వివరాలు

గరిష్ఠఉష్ణో|గత 88డిగ్రీలుసెంటి|గ్రేడ్
కనిష్ఠ ఉష్ణో|గత 72 సెంటి|గ్రేడ్.
నేటి ఉదయం 8-30 గంటలకు ఉష్ణో|గత 76 డిగ్రీల సెంటి|గ్రేడ్.

లండన్, జూలై 23

బ్రిటన్‌లో ఒడంబడికలు కలిగి ఉన్న కువాయిత్ రాజ్యం సమైక్య అరబ్ రిపబ్లిక్‌లో జేరబోతున్న విషయాన్ని ధృవీకరించటానికి అధికారికంగా ఆ విషయంపై తనకేవీ వార్తలు అందలేదని బ్రిటిష్ విదేశాంగ ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ అన్నారు.

భారతదేశానికి ప్రపంచ బ్యాంకు అప్పు

(1వ పేజీ తరువాయి)

ఇది దివిసికి మూడో అప్పు ఈ సంస్థ ఇదివరకే ప్రారంభించిన పనులకు కావలసి 60,70 లక్షల డాలర్లు ఖర్చుకు ఇది ఉపయోగపడుతుంది.

ఈ అప్పును 20 సంవత్సరాల్లో తీర్చాలి. వడ్డీ 5 3/9 శాతం.

ప్రపంచ బ్యాంకు ఇటీవల భారతదేశానికి రెండు అప్పులు మంజూరు చేసిందని పాఠకులకు తెలిసే ఉన్నది ఒక ఋణం మద్రాసురేవు విస్తరణకు రెండవది కలకత్తారేవు విస్తరణకు ఇవ్వబడింది.

అరబ్ జాతిలో ఇరాక్ స్థానం

రాజ్యాంగంలో వివరణ

కైరో, జూలై 24

ఇరాక్ తాత్కాలికరాజ్యాంగంలో ఆదేశం "అరబ్ జాతిలో వేరు చేయలేని భాగమైనదిగా" ప్రకటించబడినట్టు ఇరాక్ న్యాయమంత్రి సైయద్ ముస్తఫాకాలీ నేడిక్కడ వెల్లడించారు.

కైరోలో ఇరాక్ విప్లవోత్సవాలలో పాల్గొనడానికి వచ్చిన శ్రీ అలీ ఇతర ప్రతినిధులు నేడు బాగ్దాద్‌కు తిరిగి వెళ్ళారు,

ఇరాక్ విదేశాంగ విధానం "అన్ని దేశాలతోను స్నేహపూర్వకం. సహకార భావంతో ఉండాలనేదేనని, ఇరాక్ తన అంతర్జాతీయ బాధ్యతలను గౌరవిస్తుందని" ఆయన అన్నారు

బిస్కట్ల ధరల హెచ్చింపు

బిస్కట్లను తయారు చేయటానికి ఉపయోగించబడే ముడిపదార్థాల ధరలు పెరిగిన కారణంగా, ఈ క్రింది ఫ్యాక్టరీలు అవి తయారుచేస్తున్న బిస్కట్ల ధరలను స్వల్పంగా పెంచవలసి వచ్చినది. ముడిపదార్థాల ధరలు తగ్గిన వెంటనే, బిస్కట్ల ధరలు కూడా తగ్గించ బడగలవు.

అశోక బిస్కట్ వర్క్స్
ప్రేమ్ బిస్కట్ వర్క్స్
జైభవాని బిస్కట్ వర్క్స్

సెంట్రల్ రైల్వే వేలం నోటీసు

ఎవరికేత క్లెయిమ్ చేయబడనట్టిని, సరకు డెలివరీ కాబడనట్టిని, పెద్ద మొత్తాలలో ఉన్న వివిధ సామగ్రి మామూలు వస్తువులు, వంట చెరకు, తదితర వస్తువులు-భారత రైల్వేల, చట్టం 9 (1890) 55, 56 సెక్షన్ల ప్రకారం, 7-8-1958 వ తేదీ గురువారంనాడు ఉదయం 10 గంటలకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ గూడ్స్ షెడ్డు వద్ద బహిరంగ వేలం వేయబడతాయి.

చెల్లింపు షరతులు

అక్కడే వెంటనే పైకం చెల్లించాలి. కచ్చితమైన మొత్తం మాత్రమే చెల్లించాలి. అసలుమొత్తం కన్న పెద్ద నోట్లు అంగీకరించబడవు. వేలానికి పెట్టబడిన వస్తువుల మంచి చెడ్డలు, తూకం, కొలత వగైరాలకు రైల్వే అధికారవర్గం ఎట్టి బాధ్యత వహించదు, వేలానికి పెట్టబడిన ఏ వస్తువులనైనా, ఏకారణమూ తెలియజేయకుండా వేలం నుంచి ఉపసంహరించుకొనటానికి అధికార వర్గానికి హక్కు ఉండగలదు.

సికింద్రాబాద్ గూడ్స్ షెడ్ గూడ్స్ ఇన్‌స్పెక్టర్ వద్ద నుంచి పూర్తి వివరాలను పొందవచ్చు. 6-8-1958 బుధవారం ఉదయం 11 గంటలనుంచి సాయంత్రం 5 గంటలవరకు వస్తువులను తనిఖీ చేసుకొనవచ్చు.

శుక్రవారం, 1-8-58 న బ్రహ్మాండమైన విడుదల!

నగీనా ఫిల్మ్స్ వారి

పోస్ట్‌బాక్స్ 999

నటీనటులు: సునీల్‌దత్, శకీలా, పూర్ణిమ, లీలావిట్నీస్, కృష్ణకాంత్, అమర్‌నాథ్, తివారీ, కుందన్, గులాబ్, మిర్జాముషరాఫ్, మనోరమ

నిర్మాత, దర్శకుడు రవీంద్రదావే సంగీతం కల్యాణ్‌జీ వీరాజీ

— ఒకేసారి —

అశోక్ హైదరాబాద్ లిబర్టీ హైదరాబాద్ మనోహర్ సికింద్రాబాద్

(Trupix) — విజయ రిలీజ్ —

నేడే బ్రహ్మాండమైన విడుదల!

అందరి శరీరాలలోను ప్రవహించేది ఎర్రటి ఒకే రక్తమైనప్పుడు ఒకరు ఎక్కువ, ఒకరు తక్కువ అనే విచక్షణలు ఎందుకుండాలి? హృదయాలను కదిలించి వేసే ఓ గురు వ్యక్తుల గాథ ఈ ప్రశ్నకు సమాధానం ఇస్తుంది.

నేడే సపరివారంగా చూచి ఆనందించండి...

రూప్‌కళ పిక్చర్స్ సమర్పించు

* పర్వరిష్ *

నటీనటులు:

రాజ్‌కపూర్

మాలాసిన్హా

నజీర్ హుసేన్

లలితాపవార్

కృష్ణకాంత్

పీలా వాజ్

మహమూద్

రాధాకృష్ణ

నిర్మాత: మహిపత్‌రాయ్‌షా

దర్శకత్వం: ఎస్. బెనర్జీ

సంగీతం: రత్తారామ్

పాటలు: హస్రత్ జైపురి

కళ: కామాదేశాయ్

ప్యాలెస్-హైదరాబాద్

శుక్ర, శని, ఆది, సోమవారాలలో 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

అజంతా-సికింద్రాబాద్

శుక్ర, శని, ఆది, సోమవారాలలో 3 ఆటలు: 3-30, 6-30, 9-30

రాబోయే మంగళవారం, బుధవారం, గురువారాలలో ప్యాలెస్‌లో మాత్రమే 3-30 గంటలకు మ్యాటినీ గలదు.

(Trupix) — మ్యూజికల్ ఫిల్మ్స్ రిలీజ్ —